జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 105 | హైదరాబాద్, ఫిబ్రవరి 05 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# నేడు తెలంగాణకు మోదీ

హైదరాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు హైదరాబాద్‌కు రానున్నారు. పీఎం హైదరాబాద్ పర్యటనకు సంబంధించి షెడ్యూల్ ఖరారైంది. సంగారెడ్డి జిల్లాలోని ఇక్రిసాట్ స్వర్ణోత్సవాలతో పాటు రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లో నిర్వహిస్తున్న రామానుజచార్యుల సహస్రాబ్ది సమారోహంలో పాల్గొననున్నారు. మొత్తంగా ప్రధాని పర్యటనను పరిశీలిస్తే.. ప్రధాని రేపు మధ్యాహ్నం 2.10 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో పఠాన్‌చెరులోని ఇక్రిశాట్ క్యాంపస్‌కు చేరుకుంటారు. ఇక్రిశాట్ 50వ వార్షికోత్సవ వేడుకలను మోదీ ప్రారంభించనున్నారు. మొక్కల సంరక్షణపై ఇక్రిశాట్ వాతావరణ మార్పు పరిశోధనా సదుపాయం, రాపిడ్ జనరేషన్ అడ్వాన్స్‌మెంట్ ఫెసిలిటీని ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన ఇక్రిశాట్ లోగోను మోదీ ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేయనున్నారు. అనంతరం ప్రధాని మోదీ ముచ్చింతల్ ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరనున్నారు. దాదాపు 5 గంటల ప్రాంతంలో ఆయన ముచ్చింతల్‌లోని చిన్నజీయర్ స్వామి ఆశ్రమానికి చేరుకుంటారు. అక్కడ రామానుజాచార్య సహస్రాబ్ది ఉత్సవాల్లో పాల్గొంటారు. యాగశాలలో సాయంత్రం 6 గంటలకు పెరుమాళ్లను దర్శించుకొని విశ్వక్ సేనుడి పూజ చేస్తారు. అనంతరం సమతామూర్తి కేంద్రానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో మోదీ పాల్గొంటారు. 216 అడుగుల ఎత్తైన సమతామూర్తి విగ్రహానికి మోదీ.. చినజీయర్? స్వామితో కలిసి పూజ చేస్తారు. తర్వాత సమతామూర్తి విగ్రహాన్ని జాతికి అంకితమివ్వనున్నారు. అనంతరం అక్కడి నుంచే మోదీ తన సందేశాన్ని ఇవ్వనున్నారు. మోదీ సమక్షంలోనే రామానుజచార్యుల విగ్రహంపై 15 నిమిషాలపాటు 3డీ లైటింగ్ ప్రదర్శిస్తారు. మోదీ ముచ్చింతల్ ఆశ్రమం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రయాణించే మార్గంలో పోలీసులు ఆంక్షలు అమలు చేయనున్నారు. ఆ రూట్‌లో మోదీ ప్రయాణించే సమయంలో ఎవరినీ అనుమతించబోమని అధికారులు ప్రకటించారు. ముచ్చింతల్ ఆశ్రమం నుంచి ప్రధాని మోదీ రోడ్డు మార్గంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో మోదీ ఢిల్లీ బయలుదేరి వెళతారు.

### ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్?..

పీఎం నరేంద్ర మోదీ హైదరాబాద్ ?పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీఎస్? సోమేశ కుమార్? ఆఫీసర్లను ఆదేశించారు. సమతామూర్తి కేంద్రం, విగ్రహ పరిసరాలను సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి పరిశీలించారు. పీఎం టూర్?ను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రధాని పాల్గొనే వేదికల (మిగతా 2లో..)

## గిట్టుబాటు ధర కోసం రైతుల ధర్నా



కోదాడ : వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ జడ్చర్ల – కోదాడ జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు ధర్నా చేశారు. దీంతో కొంత సమయం పాటు అక్కడ ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...మార్కెట్ యార్డ్ అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై తమని మోసం చేస్తున్నారన్నారని వాపోయారు. ప్రభుత్వం వేరుశనగ పంట క్వింటాల్ కు రూ. 8వేల ఒక వంద ధర నిర్ణయించగా.. మార్కెట్ అధికారులు, దళారులు కుమ్మక్కై రూ. 4 వేల 700లే ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తమది రైతు ప్రభుత్వం అంటూనే.. రైతులను నట్టేటా ముంచుతున్నారని వారు తమ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ అధికారులు వేరుశనగ పంటను కొనకపోతే మార్కెట్ మూసివేస్తామని వారు హెచ్చరించారు. తమకు అన్యాయం చేస్తున్న అధికారులు, దళారులపై చర్యలు తీసుకొని, గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేశారు.

## నేడు బాసరలో పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు

### దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



బాసర : నిర్మల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలోని జ్ఞాన సరస్వతీ ఆలయం వసంత పంచమి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 5న వసంత పంచమి కావడంతో ఒక రోజు ముందే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల ఉత్సవాల కోసం ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు అధికారులు. తెల్లవారుజాము 3 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు బట్టలు సమర్పించనున్నారు. వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుందని భక్తుల నమ్మకం. ఉత్వాలలో భాగంగా మంగళ వాయిద్య సేవ, సుప్రభాత సేవ, అభిషేకం, పూర్ణాహుతి, మహావిద్యా హోమం, బలిదానం, గణపతి హోమం, చండీయాగం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలుంటాయని అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఉత్తర భారతదేశం నుంచి భక్తులు పెద్ద ఎత్తున బాసరకు రానున్నారు. భక్తులు కరోనా వైరస్ బారిన పడకుండా భౌతిక దూరం పాటించేలా ఏర్పాట్లు చేశారు అధికారులు. మాస్కులు కంపల్సరీ చేశారు. గతంలో చిన్నపిల్లలకు క్యూలైన్లో పాలు, మంచినీళ్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేసేవారు. కరోనా నిబంధనల వల్ల ఈసారి వాటిని రద్దు చేశారు. భక్తులు ఇబ్బందిపడకుండా మండపాలు, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనానికి ముందు తెల్లవారుజామునే గోదావరిలో స్నానం చేస్తుంటారు భక్తులు. దీంతో ముందు జాగ్రత్తగా నది దగ్గర గజ ఈతగాళ్లను రెడీగా ఉంచారు ఉంచారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు.

## 13న హైదరాబాద్ కు రాష్ట్రపతి



హైదరాబాద్: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 13, 14 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలిక షెడ్యూల్ పంపించింది. రాష్ట్రపతి 13న ముంబై నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో వస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ముచ్చింతల్‌లో జరిగే శ్రీరామానుజ సహస్రాబ్ది ఉత్సవాలలో పాల్గొంటారు. ఆ తరువాత రాష్ట్రపతి రాజ్‌భవన్‌కు చేరుకొని రాత్రి అక్కడే బసచేస్తారు. 14న ఉదయం 10.20 గంటలకు ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి వెళ్తారు.

## కేసీఆర్ వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర ఉంది: రేవంత్ రెడ్డి

### రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



హైదరాబాద్ : రాజ్యాంగంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 48 గంటల దీక్ష ముగిసింది. ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతంతో పాటు పలువురు నేతలకు నిమర్మరసమిచ్చి దీక్ష విరమింపజేశారు రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని నాశనం చేసేందుకు పన్నిన పెద్ద కుట్ర అని, దీనికి మోడీ సూత్రధారి అయితే కేసీఆర్ పాత్రధారి అని అన్నారు. మోడీ నుంచి దేశాన్ని, కేసీఆర్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు.

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కేటీఆర్..



నాగర్ కర్నూల్ :నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో నూతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన తర్వాత మంత్రి కేటీఆర్ పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కేటీఆర్ ముచ్చటించారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేటలో ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అధునాతన సదుపాయాలతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డితో కలిసి మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఇవ్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. అందరం పుడుతాం.. మన కాలపరిమితి ముగిశాక నిష్క్రమిస్తాం. పది మందికి ఉపయోగపడే పనులు చేస్తేనే చిరస్థాయిగా గుర్తుండిపోతాం. ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఎంతో కష్టపడి జీవితంలో పైకి వచ్చారు. రాష్ట్రంలోనే ఒక వేలాది మందికి ఉద్యోగాలు కల్పించే పరిశ్రామికవేత్తగా ఎదిగారు. అంతేకాకుండా తనకు జన్మనిచ్చిన ప్రాంతాన్ని మరిచిపోకుండా, పుట్టిన గడ్డ రుణం తీర్చుకున్నారు. కార్పొరేట్ పాఠశాలల కంటే ఈ స్కూల్ బాగుంది. ప్రధానోపాధ్యాయుడి చాంబర్, టీచర్ల స్టాఫ్‌రూమ్, (మిగతా 2లో..)

**ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలి**

(వివరాలు 5లో..)

## గోరఖ్‌పూర్ నుంచి యోగి ఆదిత్యనాథ్ నామినేషన్...



గోరఖ్‌పూర్ : యోగి ఆదిత్యనాథ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరికొందరు ఉన్నత స్థాయి బీజేపీ నేతలు హాజరయ్యారు. శాసన సభ ఎన్నికల్లో యోగి పోటీ చేయడం ఇదే తొలిసారి. గతంలో ఆయన ఐదుసార్లు గోరఖ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఉత్తర ప్రదేశ్ శాసన సభ ఎన్నికలు ఫిబ్రవరి 10 నుంచి మార్చి 7 వరకు ఏడు దశల్లో జరుగుతాయి. గోరఖ్‌పూర్ అర్బన్ శాసన సభ నియోజకవర్గానికి పోలింగ్ మార్చి 3న జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు మార్చి 10న వెలువడతాయి. యోగి నామినేషన్ దాఖలు చేయడానికి ముందు ఆయనతోపాటు (మిగతా 2లో..)

## వట్టి మాటలు భారత్‌కు, ఉద్యోగాలు చైనాకు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం చెప్తున్న 'మేక్ ఇన్ ఇండియా'పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా విరుచుకుపడ్డారు. వట్టి మాటలు భారత దేశానికి, ఉద్యోగాలు చైనాకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చైనా నుంచి కొని తెచ్చుకో వడం'గా ఈ పథకం మారిందని దుయ్యబట్టారు. చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలను, అవ్యవస్థీకృత రంగాన్ని మోదీ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందన్నారు.



## జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



మధిర ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో చైర్మన్ లింగాల కమల్ రాజు కృషి తో మంజూరైన రూ. 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ రావూరి శివనాగకుమారి చేతుల మీదగా బాధితుడు సుంకర సునీల్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదవారికి అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో ప్రతి ఒక్కరికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తరు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస రావు, టిఆర్ఎస్ నాయకులు మొండెం వెంకన్న, తల్లపు రెడ్డి నాగిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్, వై సర్పంచ్ అన్నం గోపాలరావు, సెక్రటరీ నరేందర్ రెడ్డి, ముదిగొండ వెంకట నరసయ్య పాల్గొన్నారు.

## శీలం పుల్లారెడ్డి కాలేజీలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు





మధిర ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి :మధిర పట్టణంలో శుక్రవారంం నాడు శీలం పుల్లారెడ్డి మరియు భరత్ డిగ్రీ కళాశాల, శ్రీనిధి ఇంటర్ కళాశాల విద్యార్థులతో తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చేందుకు యువత పాత్ర పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు పై కలిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది ఈ సదస్సులో ఎక్సైజ్ సిఐ శ్రీ కె నాగేశ్వర్ రావు, మధిర టౌన్ పోలీస్ ఎస్ఐ శ్రీ సతీష్ కుమార్ గారు మరియు ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీమతి ఎం శార్వాణి మరియు కళాశాల కరస్పాండెంట్ పుల్ల రెడ్డి మరియు ప్రిన్సిపల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. చేయూత డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ పొందుతున్న బాధిత వ్యక్తులకు మత్తు మరియు మాదక ద్రవ్యాల మాదకద్రవ్యాల నుండి విముక్తి కొరకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె నాగేశ్వర్ రావు మరియు ఎస్ ఐ శార్వాణి నేతృత్వంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత ఆర్గనైజేషన్ వేణుగోపాల్ రెడ్డి , మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు విచారణ

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ మండలంలోని వివిధ గ్రామాలలో దళిత బంధు పథకం ద్వారా మందిని లబ్ధిదారులను గుర్తించడానికి మండల అధికార యంత్రాంగం అధికారులు విచారణ చేశారు మండలంలో మొత్తం 26 మందిని పూర్తి ఉన్నట్లు అధికారులు తెలిపారు మండల తాసిల్దార్ చిన్నప్ప నాయుడు ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి రజిత లు గ్రామాలలో పర్యటించి విచారణ చేసి రక్తంలో ను ఎంపిక చేశారు మండలంలోని గౌతాపూర్ సిరిగిరిపేట్ కోటపల్లి తదితర గ్రామాలలో విచారణ చేశారు .

## పాఠకులు గ్రంథాలయాలు వినియోగించుకోవాలి

### జిల్లా చైర్మన్ కనక యాదవ్ రావు



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 04 (ప్రజాపాలన, ప్రతినిది) : పాఠకులు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. పౌర గ్రంథాలయ శాఖ ఉత్తర్వులు మేరకు 2022, 23, ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలను తయారుచేసి సంచాలకుల ఆమోదం మేరకు సమర్పించడం జరిగిందని తెలిపారు. కాగజ్ నగర్ శాఖ గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ 22 లక్షల నిధులతో చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకూ తాత్కాలికంగా పురపాలక సంఘం వారు సూచించిన ఉచిత వసతి గల భవనంలో నిర్వహించేందుకు తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి మునీశ్వర్, ఎం కృష్ణమూర్తి, లైబ్రేరియన్ వెంకటరమణ, సతీదేవి, సదానందం, మజీద్, ఉదయ్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కేటీఆర్..

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలకు ల్యాబ్స్, భోజనశాల, గ్రౌండ్ అద్భుతంగా ఉన్నాయి. ఇంత మంచి వాతావరణం ఏ కార్పొరేట్ పాఠశాలలో కూడా లేదు. పుట్టినగడ్డ రుణం తీర్చుకోవడానికి ఒక విద్యాలయానికి నిధులు సమకూర్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. రూ. 7,289 కోట్లతో 26 వేల పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమంతో తీర్చిదిద్దుతున్నాం. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఊహించని పదవికి న్యాయం చేస్తున్నా

## మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్



వికారాబాద్ బ్యూరో 04 ఫిబ్రవరి ప్రజాపాలన : ఒక సాధారణ గృహిణిగా జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం వచ్చిందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా విధులు నిర్వహిస్తానని నేనెప్పుడూ ఊహించలేదని పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ హాల్లో రెండు సంవత్సరాల మున్సిపల్ పాలకవర్గం కాలపరిమితి పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆత్మీయ అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ గృహిణిగా ఉన్న నేను రాజకీయాలకు కొత్త అయినా నా భర్త చిగుళ్ల పల్లి రమేష్ సహకారం, ప్రోత్సాహంతో పాలనా పగ్గాలు చేపట్టానని స్పష్టం చేశారు. రాజకీయ రంగంలో విశేష అనుభవం ఉన్న నా భర్త సహకారం మరువలేనిదని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ గా కావలసిన నా భర్త చిగుళ్ల పల్లి రమేష్ చిరకాల కోరికను నాకు చైర్ పర్సన్ గా దక్కించుకోవడంలో చేసిన కృషి అభినందనీయమని అన్నారు. నేను చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొత్తలోనే కరోనా మహమ్మారి పంజా విసిరిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి నుండి పట్టణ ప్రజలను రక్షించుకొనుటకు నా భర్త సహకారం పారిశుద్ధ్య కార్మికుల అండదండలు తోడ్పడ్డాయని వివరించారు. ఒక పురుషుని విజయం వెనక స్త్రీ ఉంటుందని అంటారు కానీ నా విజయం వెనుక నా భర్త రమేష్ తోడ్పాటు ఎంతో ఉందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి జనరల్ మహిళ కు రిజర్వు కనబడిందని పేర్కొన్నారు. చైర్మన్ కు తగిన అర్హత గల వ్యక్తి కోసం భూతద్దంలో వెతికి రాజకీయాలలో విశేష అనుభవం ఉన్న చిగుళ్ల పల్లి రమేష్ భార్య మంజులను ఎన్నికల్లో నిలబెట్టాల్సి వచ్చిందని వివరించారు. మహిళలంటే అలుసు కాదు పాలనలో చాకచక్యం నిరూపిస్తారనడానికి నిదర్శనమే చిగుళ్ల పల్లి మంజుల రమేష్ అని కొనియాడారు. అనంతరం పాలకవర్గం రెండు సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం ముత్తహర్ షరీఫ్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్ లు కాంట్రాక్టర్లు పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత స్మశాన వాటికలు

### చివరి మజిలీని అష్టకష్టాలతో పూర్తి చేస్తున్న దళితులు



మధిర ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధిమధిర నియోజకవర్గంలో ఉన్న దళిత స్మశానవాటికలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. నియోజకవర్గంలో ఉన్న 142 గ్రామాల్లో సుమారు 120 గ్రామాల్లో దళితులకు స్మశాన వాటికలు ఉన్నాయి. కానీ దళిత స్మశానవాటికలో కనీస సౌకర్యాలు లేక అష్టకష్టాలు పడుతూ మృతదేహాలను సమాధి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్ని గ్రామాల్లో అయితే స్మశానవాటికలకు వెళ్లేందుకు సరి అయిన దారి కూడా లేదు. వర్షాకాలం అయితే మృతదేహాలను తీసుకొని స్మశాన వాటికలోకి వెళ్లేందుకు అష్టకష్టాలు పడాల్సి పరిస్థితులున్నాయి. దళితుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు పాలకులు చెబుతున్నా ఆచరణలో మాత్రం అవి అమలు కావడం లేదు. కొన్ని గ్రామాల్లో సమాధి చేయడానికి మృత దేహంతో పాటు దళిత స్మశాన వాటిక వద్దకు వచ్చిన బంధుమిత్రులు సమాధి చేసే వరకు ముక్కు మూసుకొని ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి. గతంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా దళిత స్మశానవాటికలో పెరిగిన ముళ్ళకంప తొలగించి స్మశానవాటిక వద్దకు వెళ్లేందుకు చిన్నపాటి రహదారిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హిందువుల కోసం వైకుంఠ దామాలను ఏర్పాటుచేసిన ప్రభుత్వం దళిత స్మశానవాటికల అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎల్పీ లీడర్ మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక నిధులతో వైకుంఠ ధమాలను నిర్మించింది. అక్కడ మౌలిక వసతులు సైతం కల్పించింది. అదేవిధంగా దళితులకు కేటాయించిన స్మశాన వాటిక లలో సైతం మౌలిక వసతులు కల్పించాలని దళిత సంఘాలు కోరుతున్నాయి. ఇదిలా ఉండగా కొన్ని గ్రామాల్లో అయితే ఇప్పటికి కూడా దళితులకు స్మశాన వాటికలు లేకపోవటం గమనార్హం. గ్రామాల్లో దళితులకు స్మశానవాటికలో ఏర్పాటు చేయాలని గతంలో అనేక రాజకీయ పార్టీలు ఉద్యమాలు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం దళితుల స్మశాన వాటికలు ఏర్పాటు చేసి వాటిల్లో మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

## సీసీ కెమెరాల పై అవగాహన కల్పించిన ఎస్సై తేజావత్ కవిత



బోనకల్,ఫిబ్రవరి4 ప్రజాపాలన ప్రతినిధి: పల్లెల్లో జరుగుతున్న దొంగతనాలు, ఘర్షణలను పూర్తిస్థాయిలో నియంత్రించాలంటే సీసీ కెమెరాలు తప్పనిసరి అని స్థానిక బోనకల్ ఎస్ ఐ తేజవత్ కవిత తెలిపారు. మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో గ్రామస్తులు సహకారంతో మండలంలోని మొదటిగా సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ ఏ ఎస్ ఐ దొండపాటి వెంకటనరాయణ మాట్లాడుతూ గ్రామంలోని సీసీ కెమెరాలు ముందస్తుగా ఏర్పాటు చేసుకున్నందుకు సర్పంచ్ ను,గ్రామ ప్రజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి,మరియు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు యనమద్ది సత్యం,ఆళ్ల మోహనరావు, మత్స్య శాఖ అధ్యక్షులు ఆకాం శ్రీనివాసరావు, పులగం హనుమంతరావు బ్రదర్స్, చెడే సాయిబాబా, యనమద్ది వెంకటేశ్వరరావు, తదితరులు ముందుకు వచ్చి సహరించినదుకు వారిని ఎస్ ఐ కవిత ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆళ్ల ప్రసాద్,ఆళ్ల హనుమంతరావు,వార్డు మెంబెర్ పిట్టల నాగేశ్వరరావుమత్స్య శాఖ ఉపద్యక్షుడు రెడ్డిబోయిన వీరబాబు,సొసైటీ డైరెక్టర్ చుట్టూ వీరబాబు,పెద్దప్రోలు కోటేశ్వరరావు,గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణకు మోదీ

(మొదటి పేజీ తరువాయి)

వద్ద భద్రతా ఏర్పాట్లతోపాటు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తును బ్లూబుక్ ప్రకారం అమలు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. వీవీఐపీ పర్యటన సమయంలో కరోనా ప్రొటోకాల్స్ పాటించేలా చూడాలని హెల్త్?సెక్రటరీని సీఎస్ ఇప్పటికే ఆదేశించిన సంగతి తెలిసిందే..వీవీఐపీ పాస్ హోల్డర్లకు షెడ్యూల్ చేసిన ప్రోగ్రామ్కు ముందే ఆర్టీ పీసీఆర్? కోవిడ్ టెస్టులు చేయాలన్నారు. పీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్?బీ అధికారులను? ఆదేశించారు. శంషాబాద్ ఎయిర్?పోర్ట్, ఇతర వేదికల వద్ద ఏర్పాట్లను పరిశీలించాలని రంగారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా కూడా భద్రత విషయంలో చిన్న పొరపాటు కూడా ఉండకూడదని అధికారులను ఆదేశించారు.

## గోరఖ్‌పూర్ నుంచి యోగి ఆదిత్యనాథ్ నామినేషన్...

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ఓ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని అధికరణ 370ని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం రద్దు చేసిందని,అదేవిధంగా అయోధ్యలో రామాలయం నిర్మాణం కలను వాస్తవంగా సాకారం చేసిందని చెప్పారు. 2017లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో బీజేపీ నాలుగింట మూడొంతుల ఆధిక్యంతో గెలిచిందన్నారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహాకూటమిని బీజేపీ ఓడించిందని చెప్పారు. గడచిన ఐదేళ్ళలో ఉత్తర ప్రదేశ్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. తన ప్రభుత్వ విధానాల వల్ల అన్ని వర్గాలు లబ్ధి పొందాయన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ఎవరూ వేలెత్తి చూపలేరని చెప్పారు. అమిత్ షా మాట్లాడుతూ, యూపీ శాసన సభ ఎన్నికల్లో బీజేపీకి 300కుపైగా స్థానాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రాన్ని మాఫియా నుంచి విముక్తి చేశారన్నారు. యోగి–మోదీ ప్రభుత్వాలు పేదల చెంతకు అభివృద్ధిని తీసుకొచ్చాయన్నారు.

## శ్రీ బాలేశ్వర స్వామి రథోత్సవ నవరాత్రులు

### భక్తిశ్రద్ధలతో చండి సప్తశతి మహాయాగం



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 4 (ప్రజాపాలన, ప్రతినిధి) : కేబీ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్దవాగు నదీ తీరాన గల శ్రీ బాలేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 7వ తేదీ సోమవారం నిర్వహించే రథోత్సవాన్ని పురస్కరించుకుని నవరాత్రుల్లో భాగంగా 3 వరోజు శుక్రవారం ఆలయ అర్చకులు శ్రీధర్, అజయ్ ల ఆధ్వర్యంలో శ్రీ చండీ సప్తశతి మహా యాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, రాజో పచారములు, మహా మంత్రపుష్పం, మంగళ హారతి, తీర్థ ప్రసాదవితరణ, చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఢిల్లీ విజయ్ కుమార్ శర్మ, వినయ్, బాలేశ్వర, ఆలయ కమిటీ సభ్యులు సింగాడే అశోక్, భక్తులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మధిర ఫిబ్రవరి 4 ప్రజా ప్రతినిధిలిమధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు శ్రీ నిధి కళాశాల యందు యువత మత్తు పదార్థాలు పై అవగాహన సదన్సు లో అధికారులుమాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం రావాలనిచేయూత మత్తు పదార్థాల పునరావాస కేంద్రంలో మరియు శ్రీనిధి జూనియర్ కళాశాల, మధిర నందు ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్ శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ అవగాహనా కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నాగేశ్వరావు హాజరై యువత 13 సంవత్సరాలనుండి 19సంవత్సరాల వయసులో మత్తు పదార్థాలకు అలవాటుపడి దానికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మరియు సమాజంలో తప్పుడు పనులకు ప్రేరేపించబడి నష్టపోతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు చెడు అలవాటుకు దూరంగా ఉండాలని చదువు మీద దృష్టి పెట్టి ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు.. మరియు శుభాకాంక్షలు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సర్వాణి మాట్లాడుతూ మీరు ని మీ స్నేహితులు గాని ఇటువంటి వ్యసనాలకు బానిసలైతే వెంటనే మాకు తెలియజేస్తే వారికీ చేయూత మత్తు పదార్థాల సెంటర్లో కౌన్సిలింగ్ ఇప్పిస్తామని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి,కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనకల్ లో గంజాయి ,డ్రగ్స్, మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించిన ఎస్సై తేజావత్ కవిత



బోనకల్ ఫిబ్రవరి 4 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మాదకద్రవ్య రహిత రాష్ట్రం గా చేయాలనీ పోలీస్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేసినందున బోనకల్ ఎస్ ఐ బోనకల్ మండల స్థాయి గంజాయి, డ్రగ్స్ నివారణకు అవగాహనా సందస్సు స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత, పాల్గొని మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కవిత మాట్లాడు మత్తు పదార్థాలు అనేవి మన రాష్ట్రనికి కాదు దేశానికి చిడాపురుగు ఇందులో బాధాకరమైన విషయం యువత ఎక్కువగా ఉండటం అదే విదంగా తల్లితండ్రులు వారి పిల్లల పట్ల శ్రద పెట్టి చూసుకోవాలని మరియు గంజాయి సాగు చేసే వారిపె చర్యలు తీసుకోవాలని ఎస్సై వారిని కోరారు. అదేవిదంగా ఇది ఒక వ్యాపారం గా దంద చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో , మండల విద్యాశాఖ అధికారి ఇందిరా జ్యోతి, బోనకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఏఎస్ఐ వెంకటనారాయణ, బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా నాయక్ ,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా అందించాలి



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) :రబీ సీజను మొదలై నారుమళ్ళు పూర్తయి విత్తనం మొలకెత్తే దశలో రైతులకు యూరియా ఎరువును అందించి పంటను కాపాడాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు వ్యవసాయ అధికారులును కోరారు..ఆలమూరు మండలం పెనికేరులో గ్రామస్థులు, రైతులుతో కలసి ఆర్బీకే కేంద్రం వద్దకు వెళ్ళిన సత్యానందరావు యూరియాని సకాలంలో అందించాలని అధికారులును కోరారు..రైతులకు సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని కాంప్లెక్స్ ఎరువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని జిల్లా కలెక్టరును కోరుతూ వినతి పత్రాన్ని వారికి అందించారు ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతిష్ రాజు, మెర్ల గోపాలం, రామనజుల శేషగిరిరావు, గొడవర్తి భాస్కరావు, ఈదల నల్లబాబు, జక్కంపూడి వెంకటస్వామి, గుత్తుల పట్టాభిరామరావు, మాసబత్తుల ఆనందరావు, సలాది నాగేశ్వరరావు, బోడపాటి మారుతి, గొడవర్తి బాబీ, కొమ్ము నారాయుడు, గన్ని విష్ణు, గుడాల ప్రభాకర్, నాగిరెడ్డి వెంకటరత్నం, యర్రంశెట్టి బుజ్జి, వడ్డీ వెంకన్న, వక్కపట్ల లక్ష్మణరావు, చోడపనీడి భాస్కరావు, గోపిశెట్టి సత్తిబాబు,గిరీష్, భావన శ్రీను, గానుగుల శ్రీను, లంక వినయ్, అభి చౌదరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను పరిశీలించిన రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన్ నాగేశ్వర్



రాజమండ్రి (రూరల్) ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం బొమ్మూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్నా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ను శుక్రువారం ఉదయం రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పరిశీలించారు.బొమ్మూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక సుద్ద గని ప్రదేశంలో నూతనంగా నిర్మిస్తున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను శుక్రవారం ఉదయం నాడు చందన నాగేశ్వర్ పరిశీలించారు.బొమ్మూరు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి చందన నాగేశ్వర్ గారికి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నుండి తడి, పొడి చెత్తలను వేరుచేసి వీటి నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ జరుగుతుందన్నారు. తడి చెత్తతో వర్మీ కంపోస్ట్, పొడి చెత్త నుండి గాజు, ప్లాస్టిక్, తదితర వస్తువులను వేరు చేయటం జరుగుతుందని వివరించారు.చందన నాగేశ్వర్ మాట్లాడుతూ ఇంటి ఇంటికి తడి చెత్త పొడి చెత్త విడిగా ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని,షెడ్డు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ఇతరులు లోపలికి రాకుండా షెడ్డు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, పంచాయతీ కార్యదర్శి కి సూచించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు ఈ - శ్రమ్ పోర్టల్ కార్డుల పంపిణీ



రాజమండ్రి (రూరల్) ప్రజా పాలన ప్రతినిధి : తోర్రెడు గ్రామంలో అసంఘటిత రంగ కార్మికులకు ఈ – శ్రమ్ పోర్టల్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో రూరల్ మండలం బీజేపీ అధ్యక్షుడు యనాపు ఏసు , బీజేపీ ఓబీసీ మోర్చా పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్ సాహస్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ ప్రసాద్ పట్నాయక్ బృందం తోర్రెడు గ్రామంలో ఈ – శ్రమ్ పోర్టల్ పై కార్మికుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించి,నమోదు కార్యక్రమం చేపట్టారని, నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల కోసం ఈ – శ్రమ్ పోర్టల్ ను ప్రారంభించిందని , ప్రతి ఒక్క కార్మికుడు ఈ పోర్టల్ లో నమోదు కావాలని,దీనికి వయోపరిమితి 18 నుండి 58 సంవత్సరాల మధ్య ఉంటుంది అని , అదే విధముగా నమోదు చేరుకున్న కార్మికుడికి 2 లక్షల వరకూ వ్యక్తి గత ప్రమాద భీమా వర్తిస్తుందని,ఈ – శ్రమ్ పోర్టల్ లో నమోదు కావడం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకము పొందే అవకాశం ఉంటుంది అని , ఈపిఎస్ , ఈఎస్ఐ సదుపాయం లేని కార్మికులు ఈ – శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చు అని.నమోదు చేసుకున్న కార్మికులకు వెంటనే కార్డులు అందజేస్తారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిట్టూరి ప్రసాద్, మండల ఎస్సి మోర్చా నాయకులు రాయుడు సత్యనారాయణ , శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చీఫ్ ఇంజనీర్ తో భేటీ అయిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన : లిటీటీడీ చీఫ్ ఇంజనీర్ తో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం ఇంజనీర్ కార్యాలయంలో కలసి మాట్లాడారు నరసరావుపేట కోటప్పకొండ లో బచ్చు కోటయ్య స్వామి ఆలయానికి మెట్ల మార్గం నిర్మాణంతో పాటు.. రొంపిచర్ల కళ్యాణ మండపం నిర్మాణం గురించి చర్చించారు. సాధ్యమైనంత త్వరగా పరిపాలన అనుమతులు వచ్చేలా చూడాలని కోరారు.

# అనాధలను అక్కున చేర్చుకున్న అంబేద్కర్ ఆశ్రమం




రాజు పాలెం ప్రజాపాలన : గరికపాటి శంకర్రావు విజయలక్ష్మి. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం కొండ మోడు శివారు వీరమ్మ కాలనీలో 2010 సంవత్సరంలో ఇద్దరు తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను ఒక తండ్రి గాని ఒక తల్లి గాని పిల్లలు కుటుంబ కలహాలతో తల్లిదండ్రులు విడిపోయిన పిల్లలు ఆ పిల్లలు చేరదీసి వారికి విద్యా బోధన చేయాలనే సంకల్పంతో 2010 సంవత్సరంలో ఆగస్ట్ 15 వ తేదీన ఒక ప్రైవేటు బిల్లింగ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల పేరుతో ఆశ్రమాన్ని ప్రారంభించటం జరిగింది అప్పుడు నుండి అనేక రకాలైన విద్యార్థిని విద్యార్థుల్లో ను అక్కున చేర్చుకుని వారికి విద్యా బోధన నేర్పించి పై తరగతులకు పంపించడం జరుగుతుంది ప్రభుత్వం సహకారంలేక పోయిన ప్పటికీ దాతల సహకారంతో ఈ ఆశ్రమం లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన నేర్పిస్తూ వారికి కావలసిన అన్ని వసతులను గత రెండు సంవత్సరాల క్రితం ఈ ఆశ్రమం నిర్వాహకులు అధినేత గరిగిపాటి శంకర్రావు తన సొంత డబ్బులతో స్థలాన్ని కొనుగోలు చేసి 12 సెంట్లు స్థలంలో రేకుల షెడ్డు నిర్మించే ఆ బిల్లింగ్ లో అన్ని వసతులతో కూడిన వసతిగృహాన్ని ఏర్పాటు చేసి విద్యార్థి విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నారు దీంతో కొడుకులు కుమార్తెలు కోడలు చూడని నిరాదరణకు గురవుతున్న తమను తాము పోషించు కు లేని వయో వృద్ధులు కూడా అక్కున చేర్చుకుని వారికి కావలసిన అన్ని వసతులు వైద్యం బట్టలు కూడా అందజేస్తూ వారికి కావలసిన వసతులను కల్పిస్తున్నారు ఈ ఆశ్రమం పెట్టినప్పటి నుండి 12 మంది వృద్ధులు మరణించడం జరిగింది వారు అంత్య క్రియలు ఆశ్రమ అధినేత గరికపాటి శంకర్రావు నిర్వహించారు ఈ ఆశ్రమాన్ని ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే మరో కొంతమందికి విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు సేవ చేయడానికి అవకాశం ఉంటుందని ఆశ్రమ అధినేత గరికిపాటి శంకర్రావువిజయలక్ష్మి తెలిపారు అదేవిధంగా కోవిడ్ సమయంలో ప్రజలకు విశేష సేవలు అందించారు కరోనా సమయంలో కర్నూల్ నుండి తెలంగాణ నుండి రాజుపాలెం మండలం పరిసర ప్రాంతాలకు మిరప కోత కూలిపనులకు నిమిత్తం వలస వచ్చిన కూలీలకు అన్నదాన కార్యక్రమం సరుకులు పంపిణీ కోవేడు పేషెంట్లు కు వారి ఇంటి దగ్గరికి వెళ్లి భోజనాలు నిత్యావసర సరుకులు ఇవ్వటం కొండ మోడు చుట్టు పక్క గ్రామాల్లో లాక్‌డౌన్ సమయంలో ఆహారాన్ని తయారుచేసుకుని పంపిణీ చేయటం లారీ డ్రైవర్లు క్లీనర్లు యాచకులకు ఆహారం ప్యాకెట్లు అందజేయడం జరిగింది పలు సేవా కార్యక్రమాలను దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ పిడుగురాళ్ల రాజుపాలెం మండలం లో కరోనా పై చేసిన సేవలకు గుర్తింపుగా కలెక్టర్ ద్వారా ప్రశంసా పత్రం అందుకోవటం జరిగింది దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కు సహకరిస్తున్న దాతలకు గరిగిపాటి శంకర్రావు కృతజ్ఞతలు తెలిపారు

## రాజ్యాంగాన్ని అవమానపరిచిన కేసీఆర్ దేశంలో ఉండే అర్హత నీకు లేదు




రాజమండ్రి( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ రాజ్యాంగని మార్చాలని నువ్వు ఇచ్చిన ప్రకటన కండిస్తున్నాం డా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించ నటువంటివారు ఈ దేశంలో ఎవరు ఉన్న కూడా దేశంలో ఉండే అర్హత లేదు అని ఎస్.సి ,ఎస్టీ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .వైరాల అప్పారావు మాట్లాడుతూ ఈ దేశాన్నీ విడిచిపెట్టి వెళ్లిపోవాలని మేము తెలిపరిస్తున్నాం డా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వార పదవులు అనుభవిస్తూ ముఖ్యమంత్రిలు, మంత్రులు పదవులు అనుభవిస్తూ బాబా సాహెబ్ ను అవమానంచిన ఈ దేశంలో ఎవరు ఉన్న కూడా తరిమి తరిమి కొడతాం అని తేలియపరిస్తూ కె.సి.ఆర్ తో పాటు తెలంగాణ మంత్రులు అన్నిటి కంటే సిగ్గులేకుండా దళిత మంత్రులు కె.సి.ఆర్ ని వెనక వేసుకొచ్చి మాట్లాడం అనేది గోరంగా నిర్ణయించాం కచ్చితంగా బాబ్ సాహెబ్ అంబెద్కర్ రజించినటి రాజ్యాంగని ప్రపంచ దేశాలు గౌరవిస్తూ వుంటే దొరలు పాలన అహంకారం తో విర్రవీగుతూ పరిపాలిస్తు నటువంటి చంద్ర శేఖర్ ని తరిమి కొడతామని కచ్చితంగా 10 తారికి లోపులో భారత దేశంనికి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఆయన కాళ్ళు పట్టుకుని క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ తో ముందు వెళ్తున్నాం కచ్చితంగా భారత్ దేశంలో ధర్నాలు, నిరసనలు ఈ కార్యక్రమం కొనసాగిస్తాం అని తెలిపరిస్తున్నాం ఈ కార్యక్రమంలో వైరాల అప్పారావు మాట్లాడారు.ఈ నిరసన లో కోరుకొండ చిరంజీవి. తాళ్లూరి విజయ కుమార్,నక్క సోమేశ్వరావ్,ఎం.ఎన్ రాజు ,పులి విరబాబు.ల్,తోలేటి రాంప్రసాద్, డాన్ సూరి,కూరాకుల రాజు,కె ప్రభాకర్ ,కె నాగేశ్వరరావు ,టీ నరింద్ర ,కె రాజకుమార్ ,పల్లి యేసు , వినోదబాబు , వేణు , ఎస్సి ఎస్టీ సంక్షేమ సంఘలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవానికి దగ్గరగా సామాన్యుని బడ్జెట్: పువ్వాడి దామోదర్



రాజమండ్రి ప్రజా పాలన ప్రతినిధి :రానున్న ఆర్థిక సంవత్సరం 2022 –23 కో 8 శాతం నుంచి 8.50 శాతం మధ్య వృద్ధి రేటు లక్ష్యంగా ఆర్థిక సర్వే పేర్కొన్నడం వాస్తవికతకి దగ్గర గా ఉన్నట్లు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పువ్వాడి దామోదర్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం2020?21 లో 7.3 శాతం ప్రతికూల వృద్ధి నమోదు కాగా ఆత్మనిర్బర్ భారత్ అమలు ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడిందన్నారు .దింతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం2021?22లో అనుకూల వృద్ధి రేటు 9.2 శాతం నమోదు కావడం శుభసూచకమన్నారు .కేంద్ర బడ్జెట్2022 –23 లో ఉద్యోగ, ఉపాధి కల్పన ద్యేయంగా ఉత్పధకత కూడిన ఆస్తులు కల్పన కు అవకాశం ఉండే విధంగా మూలధన వ్యయానికి ప్రాధాన్యత ఇచ్చే ప్రధానమంత్రి గతిశక్తి ఇన్ఫ్రట్రాక్చ్యార్ మాస్టర్ ప్లాన్ భారత్ మాల ,సాగరమల ప్రాజెక్టు లకు ఈ బడ్జెట్ లో ప్రాధాన్యత ఉంటూదని పేర్కొన్నారు. స్వయం సంవృద్ధి తారక మంత్రంగా గత బడ్జెట్ లో పేర్కొన్న ఆత్మనిర్బర్ భారత్ భవన్ ఈ బడ్జెట్లో కూడ కొనసాగుతుందని సంకేతాలు కనిపిస్తున్నటు దామోదర్ తెలిపారు.ఈ బడ్జెట్ ప్రాధాన్యత ప్రధాని మోడీ మార్క్ సబ్ కా సాత్ ,సబ్ కా వికాస్ ,సబ్ కా విశ్వాస్ తప్పకుండా కనపడుతుంది ఆశించవచ్చు.

## అంబేద్కర్ జిల్లాగా మార్చాలని విజ్ఞాపన దీక్ష



పి గన్నవరం : ప్రజా పాలన ప్రతినిధి: జిల్లాల పునర్విభజన లో భాగంగా ఏర్పాటుచేసిన కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాగా మార్చాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో భాగంగా విజ్ఞాపన దీక్షను పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ప్రారంభించారు. విజ్ఞాపన దీక్షలో భాగంగా ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలో తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు, మాజీ శాసనసభ్యులు పాముల రాజేశ్వరి దేవి, పి గన్నవరం నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కొండేటి వెంకటేశ్వరరావు అంబేద్కర్ సాధన సమితి కమిటీ జేఏసీ కన్వీనర్ కోట రామ్మోహన్ రావు తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు

## శ్రీవారి సేవలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు



నరసరావుపేట.ప్రజాపాలన :లికలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నరసరావుపేట శాసనసభ్యులు, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , శ్రీమతి గోపిరెడ్డి సుస్మితా రెడ్డి దర్శించుకున్నారు. నరసరావుపేట నియోజకవర్గంలోని మీడియా ప్రతినిధులతో కలిసి ఇవాళ ఉదయం బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తమకు %వా%1 దర్శనం కల్పించడం చాలా ఆనందంగా ఉందని, అత్యంత చేరువగా శ్రీవారి దర్శనభాగ్యం కల్పించిన ఎమ్మెల్యే కి మీడియా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB · SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 05, ఫిబ్రవరి 2022

## ఎన్నికలు కాదు, సుస్థిరాభివృద్ధే లక్ష్యం

అతి పెద్ద రాష్ట్రం, జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి తొలిదశ ఎన్నికలు జరిగేందుకు పట్టుమని 10 రోజులు కూడా లేదు. ఉత్తరప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, మణిపూర్ లాంటి రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ ఎన్నికలు ఎంతో దూరం లేవు. ఇలాంటి సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం గనుక ఉండి ఉంటే.. అది ప్రవేశపెట్టే బడ్జెట్ ఎలా ఉంటుంది..? తాయిలాలు, వరాల జల్లు, హామీలు, వాగ్దానాలు వెరసి బడ్జెట్ ప్రసంగం కాస్తా రాజకీయ ప్రసంగంగా మారుతుంది. దశాబ్దాలుగా ఇలాంటి కాంగ్రెస్ మార్కు పాలన చూసిన రాజకీయ పండితులు, విశ్లేషకులు సైతం ఇప్పుడూ ఇలాంటి బడ్జెట్‌నే ప్రవేశపెడతారని అంచనా వేశారు. ఉత్తరప్రదేశ్‌పై వరాల జల్లు కురిపిస్తారు, త్వరలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు పెద్దపీట వేస్తారు, రైతులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలుంటాయి అంటూ బడ్జెట్ ముందు జోస్యాలు, విశ్లేషణలు వెల్లువెత్తాయి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత వారంతా నోరెళ్లబెట్టాల్సిన పరిస్థితి. ఎందుకంటే బడ్జెట్ 2022–23 రానున్న ఎన్నికల లక్ష్యంగా కాకుండా, దేశ భవిష్యత్తు లక్ష్యంగా ఉంది. వచ్చే ఎన్నికల్లో ఎలా గెలవాలన్న ఆలోచన కన్నా వచ్చే తరానికి బంగారు భవిష్యత్తు ఎలా అందించాలన్న తాపత్రయమే ఈ బడ్జెట్‌లో కనిపిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కన్నా భారతదేశాన్ని విశ్వగురుగా నిలబెట్టేందుకు పటిష్ట పునాదులు వేయాలన్న సంకల్పమే ఇందులో గోచరిస్తోంది. ఇదీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పనితీరు. ముందు దేశం.. ఆ తర్వాతే ఏదైనా అనేదే ఆయన నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానం.గత రెండేళ్లుగా కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తోంది. ఆ వైరస్ మన దేశాన్ని వదిలిపెట్టలేదు. ఎంతోమంది మృత్యువాతపడ్డారు. ఎన్నో జీవితాలు ఛిద్రమయ్యాయి. సంపన్న దేశాలు సైతం ఈ మహమ్మారి ముందు తలొంచాయి. వాటి ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలింది. ఆర్థిక పరిస్థితులు ఛిన్నాభిన్నమయ్యాయి. 130 కోట్ల జనాభా ఉన్న భారతదేశం మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కరోనా ముప్పును సమర్థంగా ఎదుర్కొంది. వైరస్ వ్యాప్తి చెందకుండా అరికట్టింది. అగ్రదేశాలతో పోలిస్తే చాలా తక్కువ ప్రాణనష్టంతో బయటపడగలిగింది. కరోనా కొత్త వేరియంట్ ఓమైక్రాన్‌తో పోరాడుతున్న ఈ జనవరి 2022లో రికార్డు స్థాయిలో రూ.1.40 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈ స్థాయిలో వసూలు కావడం ఇదే మొదటిసారి. అంటే కరోనా ముందు కన్నా మెరుగవుతున్నామనడానికి ఇది సంకేతం. దీనికి కారణం ప్రధానమంత్రి స్ఫూర్తిదాయక మార్గదర్శనంలో మనం విజయవంతంగా టీకా కార్యక్రమాన్ని చేపట్టడమే. 165 కోట్లకు పైగా ఉచిత టీకాలు అందించగలిగామంటే అది ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు కాపాడాలన్న ఆతృతకు అద్దం పడుతుంది. ప్రపంచ దేశాలెన్నో కరోనా బారి నుంచి బయటపడక ముందే అటు ఆరోగ్యపరంగానూ, ఇటు ఆర్థికపరంగానూ భారత్‌లో సాధారణ పరిస్థితులు నెలకొంటుండడం సంతోషకరం. ఈ స్ఫూర్తిని ప్రతిఫలిస్తూ దేశ ప్రగతిని పరుగులెత్తించేలా ఈ ఏడాది బడ్జెట్ రూపొందించడం ప్రశంసార్హం. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ, అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేరుస్తూ, ఆత్మనిర్భర్ భారత్ కలను సాకారం చేసే అత్యద్భుతమైన బడ్జెట్ ఈ 2022–23 బడ్జెట్.స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు పూర్తయ్యే నాటికి భారతదేశానికి అన్ని రంగాల్లో మౌలిక వసతులు కల్పించాలన్న దృఢ సంకల్పానికి ఈ బడ్జెట్ పటిష్ఠ పునాదులు వేస్తోంది. ఆరోగ్యం, సమ్మిళిత వృద్ధి, ఇంధనం, పర్యావరణం, ఆవిష్కరణలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డిజిటలైజేషన్, జీవన సౌలభ్యం ఈ బడ్జెట్‌కు మూలస్తంభాలు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అన్న సూత్రాన్ని అక్షరాలా అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం కరోనా సమయంలో వెలుగు చూస్తున్న మానసిక ఆరోగ్య సమస్యలపైనా దృష్టి పెట్టింది. అందులో భాగంగానే జాతీయ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ ప్రారంభం కానుంది.అఫర్డబుల్ హౌసింగ్ స్కీమ్ కింద 80 లక్షల ఇళ్లను నిర్మించాలన్న లక్ష్యం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. ఒకప్పుడు పూరి గుడిసెల్లో నివసించిన పేదలెందరో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇప్పుడు పక్కా ఇళ్లల్లో సురక్షితంగా ఉంటున్నారు. ఈ పథకం కింద 2.24 కోట్ల ఇళ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయింది. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీటిని అందించాలనుకోవడం ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే కాదు, వారి ఆరోగ్య సమస్యలనూ నివారిస్తుంది. దేశంలో చాలా వ్యాధులు నీటి ద్వారానే సంక్రమిస్తున్నాయి. సురక్షిత నీటితో వ్యాధులు కూడా తగ్గుతాయి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కొత్తగా మరో 3.8 కోట్ల కుటుంబాలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు రూ.60వేల కోట్లు కేటాయించారు.దేశానికి నాణ్యమైన మానవ వనరులు అందించేందుకు, రాబోయే తరం నైపుణ్యాలు మెరుగుపర్చేందుకు విద్యారంగానికి పెద్దపీట వేశారు. పీఎం ఈవిద్య కింద చేపట్టనున్న "వన్ క్లాస్‌వన్ టీవీ ఛానెల్" విద్యార్థులకు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు విస్తృతావకాశాలు ఏర్పడతాయి. 200కు పైగా చానెళ్లు రావడంతో దేశంలో ఏ ప్రాంతంలో ఉన్నా చదువుకునేందుకు పిల్లలకు సమానావకాశాలు కలుగుతాయి. ప్రాంతీయ భాషలో నేర్చుకునే వీలు ఏర్పడుతుంది. పీఎల్ఐ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం స్కీం చక్కని ఫలితాలిస్తున్నది. ఇప్పటికే ఎన్నో ఉద్యోగాలు ఏర్పడ్డాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 60 లక్షల కొత్త ఉద్యోగాలు రానున్నాయి. పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించడం భారత భవిష్యత్తుకు నిచ్చెనలు వేసేదే. రక్షణ రంగంలో వినియోగించే పరికరాల్లో 68 శాతం దేశీయ పరిశ్రమలకే కేటాయించడం ఈ రంగంలో స్వయంసమృద్ధికి దోహదం చేస్తుంది. ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు చేపట్టేందుకు, మరిన్ని పరిశ్రమలు ఏర్పడేందుకు, మరిన్ని స్టార్టప్‌లు వచ్చేందుకు, పెద్దఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలకు ఆస్కారం ఏర్పడుతుంది. రక్షణ పరికరాలు దిగుమతి చేసుకునే దేశం నుంచి ఎగుమతి చేసే దేశంగా భారత్ ఎదుగుతుంది. రైల్వేస్టేషన్ల కేంద్రంగా "వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్" రైతుల ఆదాయ మార్గాలను పెంచుతుంది. రాష్ట్రాలకు వడ్డీ రహిత రుణం అందించేందుకు లక్ష కోట్ల రూపాయలు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ సమాఖ్య స్ఫూర్తికి ప్రతిబింబం. పీఎం గతి శక్తితో రవాణా మౌలిక సదుపాయాలు వేగంగా వృద్ధి చెందుతాయి. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఎలక్ట్రిక్ వెహికిల్ వ్యవస్థను ప్రోత్సహించడం ఇంధన దిగుమతులు తగ్గించడమే కాదు, భవిష్యత్తులో భారత్ ఇంధన ఎగుమతి దేశంగా ఎదుగుతుందనడం అతిశయోక్తి కాదు. బడ్జెట్ జమా పద్దుల లెక్క కాదు, దేశ ప్రగతికి దార్శనిక పత్రం. అందుకే ఓటుబ్యాంకు రాజకీయాలను పక్కకు పెడుతూ దేశ ప్రగతికి ఈ బడ్జెట్ పెద్దపీట వేసింది. కరోనా సృష్టించిన క్లిష్ట పరిస్థితుల్లోనూ కొత్త పన్నులు విధించకుండా, ఉన్న పన్నులు పెంచకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచుతూ, పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, వ్యవసాయం, మౌలిక వసతులు, సాంకేతికతకు ఊతమిస్తూ, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేస్తూ వచ్చే 25 ఏళ్ల అభివృద్ధికి పటిష్ట పునాది వేసే ప్రగతిశీల బడ్జెట్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# ఆర్థికమంత్రి చతురత ఓట్లు తెచ్చేనా?




కొత్తబడ్జెట్ వచ్చేసింది. దాన్ని సమర్పించడం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఒక అత్యంత క్లిష్ట కార్యమే అయి ఉంటుందనడంలో సందేహం లేదు. నిశిత మేధ, పదునైన మాట, రాజకీయ అవకాశాన్ని బహుచక్కగా వినియోగించుకోగల చతురత ఆమె సొంతమే అయినప్పటికీ నరేంద్ర మోదీ ప్రభుత్వ 2022–23 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రక్రియ నిర్వహణ అంత తేలికైన విషయమా?ఐదు లక్షల కోట్ల డాలర్ల స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ని సాధించే దిశగా శీఘ్రగతిన పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థ నిర్వహణకు ప్రధాన బాధ్యురాలు ఆమె. మరి అదే ఆర్థిక వ్యవస్థలోని 80 శాతం కుటుంబాల ఆదాయాలు గత రెండు సంవత్సరాలుగా అంతకంతకూ తగ్గిపోతున్నాయనే వాస్తవాన్ని కూడా మనం విస్మరించకూడదు. ఆ కుటుంబాలలో అత్యధిక భాగం తాము ఆదా చేసుకున్న సొమ్మును ఉపయోగించుకునో లేదా రుణాలు తీసుకోవడం ద్వారానో ప్రస్తుత కష్టకాలాన్ని ఎలాగో నెట్టుకొస్తున్నాయి. నిరుద్యోగిత మున్నెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి పెరిగిపోయింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో ఇటీవల ఉద్యోగ ఆశోపహతులు అసహన, అరాచక అల్లర్లకు పాల్పడడంలో ఆశ్చర్యమేముంది? చిన్న తరహా వ్యాపారస్తుల– నిర్మలా సీతారామన్ పార్టీ బీజేపీకి సంప్రదాయ మద్దతుదారులు– పరిస్థితి సరైన రీతిలో లేదు. తొలుత నోట్ల రద్దు, పిదప వస్తు సేవల పన్ను, ఆపై లాక్‌డౌన్ వారిని మొదలంటా కూల్చి వేశాయి. అన్నట్టు రైతుల ఆదాయాన్ని 2022 సంవత్సరాంతంలోగా రెట్టింపు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2017లోనే వాగ్దానం చేశారు కదా. ఆ హామీని దృష్టిలో ఉంచుకునే అసంఖ్యాక అన్నదాతలు 2022–23 బడ్జెట్ కోసం ఎంతో ఆశగా ఎదురు చూశారు. ఈ దేశ రైతుల ఆశలు, ఆకాంక్షలు నెరవేరిందెప్పుడు? మహారాజశ్రీ పాలకులు కొత్తగా కనుగొన్న 'అమృత్ కాల్'కు కొన్ని కాంతి సంవత్సరాల ఆవల మాత్రమే 'రెట్టింపు ఆదాయం' హామీ నెరవేరగలదనే నిజం రైతులోకానికి అర్థమయింది.మన వర్తమాన ఆర్థిక ఇతిహాసం కీర్తికాంతులు ఇంతే కాదు సుమా! మన సీతారామన్ 'పరిపూర్ణ ప్రజాస్వామ్యం', 'సంపూర్ణ పత్రికా స్వేచ్ఛ' విలసిల్లుతున్న దేశానికి ఆర్థికమంత్రి కదా. అవగాహనలను ప్రభావితం చేయాలి. దృక్కోణాలను రూపొందించాలి. ప్రజలను మచ్చిక చేసుకోవాలి. ప్రభుత్వ ఆదేశాలు వారు విధిగా పాటించేలా చేయాలి. ఆంగ్ల భాషనూ, అర్థశాస్త్రాన్ని ఇచ్చినందుకు మనం భగవంతుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఆ రెండూ చాలా అందమైన జత. సౌందర్యద్వయం. ఆర్థికవ్యవస్థ వ్యవహారాల వాస్తవాలను కప్పిపుచ్చడంలో వాటికవే సాటి. ఈ పనిలో ఒకటి విఫలమయినా ఇంకొకటి అలరిస్తుంది. మన దేశ జనాభాలో అత్యధికులు సమాచారాన్ని చాలావరకు తమ తమ మాతృభాషల ద్వారానే తెలుసుకుంటారు. అయితే బడ్జెట్ విధానకర్తలు కానీ లేదా ఆ వార్షిక పద్దులపై వ్యాఖ్యానాలు చేసేవారు గానీ మన భారతీయ భాషల్లో వివేచించరుబీ భావ వ్యక్తీకరణ చేయరు. ఆర్థిక వ్యవస్థ గురించిన సమాచారం ఆంగ్ల భాషలోనే రూపొందుతుంది. ఇతర భాషలు ఆ జ్ఞానాన్ని విస్తరింపచేస్తాయి. మీడియాకు నిర్మలా సీతారామన్ కృతజ్ఞతాబద్ధురాలుగా ఉండి తీరాలి. కేంద్ర వార్షిక బడ్జెట్ ఒక టెలివిజన్ వినోదం అయిననాటి నుంచీ ఆర్థికవ్యవస్థ గురించి అనంతంగా సమాచారం మన కళ్లు, చెవుల ద్వారా మనసులో కిక్కిరిసిపోతుంది. అయితే అందులో మనం అవగాహన చేసుకునేది చాలా చాలా చాలా తక్కువ. ప్రభుత్వ విధానాలకు ఆశ్చర్యపోతున్న, పాలకులకు భయపడుతున్న, అధికార వర్గాల తోడ్పాటు అవసరమైన కొద్ది మంది వ్యాపార దిగ్గజాలు ఆర్థిక వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారుగా మీడియా బజార్‌లో వెలిగిపోతున్నారు. అంతకంటే తక్కువమంది ఆంగ్ల భాషా ప్రావీణ్యులైన ఆర్థికవేత్తలు (వీరిలో అత్యధికులు సర్కారీ, దర్బారీ సేవకులు!), లేదా ఏదో ఒక వ్యాపారరంగ ప్రయోజనాలకు కాపు కాస్తున్నవారు ఆర్థిక వ్యవస్థ గురించిన జ్ఞానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరి ప్రయోజనాలు పరస్పరం సంఘర్షించుకుంటున్నాయా? నేనైతే వినలేదు. ఇక అజ్ఞానులు, రాజీపడిన వారు లేదా రెండూ అయిన యాంకర్లు సదరు చర్చా కార్యక్రమాలను చాలా నేర్పుగా నిర్వహిస్తుంటారు. వీరంతా కలసికట్టుగా ఒక అసంబద్ధతను సృష్టిస్తారు.ఇదిగో, ఆ అసంబద్ధత ఏమిటో చెబుతాను. బడ్జెట్ ప్రసంగపాఠంలోని సంఖ్యలు, బడ్జెట్ పత్రాలలోని అంకెలు పరస్పర పొంతన కలిగి ఉంటాయా? ఉండవు. పాలకులు గతంలో ఇచ్చిన హామీలు, వారి ప్రస్తుత పనితీరుకు మధ్య సంబంధముంటుందా? అధికారంలో ఉన్నవారి వాదనలకు, ప్రజల జీవితాలలోని సత్యాలకు మధ్య లంకె ఏమైనా ఉంటుందా? ఉండదుగాక ఉండదు. ఆర్థిక సర్వేలో ఉటంకించిన అంకెలు, మరుసటి రోజు సమర్పించిన బడ్జెట్‌లోని భోగట్టాకు విరుద్ధంగా ఉన్న విషయం వెల్లడయింది ఎప్పుడో గుర్తు చేసుకోండి. కొవిడ్ కాలంలో, బాధితులకు అందిస్తున్న సహాయం గురించి ఆర్థిక మంత్రి ప్రతి రోజూ వెల్లడించిన వివరాలు గుర్తున్నాయా? మరి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీ విషయమై ఆమె ఎందుకు అంతగా మౌనం పాటించారు? పాలకుల తీరు అసంబద్ధంగా కాకుండా మరెలా ఉంటుంది? ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం వెలువరిస్తుండగా ఆమె పార్టీ వారే మహా ఇబ్బంది పడిపోవడం మీరు గమనించలేదా? ఇదంతా చాలదన్నట్టు రైతులకు డ్రోన్లు, పాత పథకాల పునఃనామకరణం, పాత హామీల పునరుద్ఘాటన, సంక్షిప్తమాటలు మొదలైన వాటిని ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో విస్తారంగా ప్రస్తావించారు. అవన్నీ బడ్జెట్ వార్తలుగా ప్రజల ముందుకు వచ్చాయి.మీడియాను మనకు అనుకూలంగా ఉంచుకోగలిగితే సగం పని పూర్తయినట్టే, అయితే రాజకీయ నిర్వహణ (పొలిటికల్మేనేజ్‌మెంట్– వృత్తి రాజకీయాలకు సంబంధించిన సమస్త వ్యవహారాలు) మాటేమిటి? ఎన్నికలలో విజయం సాధించేందుకు ఓటర్లను తమ వైపుకు తిప్పుకోవాలి. ఇందుకు మెచ్చదగిన ఆంగ్ల భాషా పరిజ్ఞానం, పనికి మాలిన అర్థశాస్త్ర పాండిత్యానికి మించినది తప్పకుండా అవసరమవుతుంది. సీతారామన్ గారూ, లద్దాఖ్‌లో చైనా సైనిక దళాలను భారత సైన్యం చావుదెబ్బలు కొట్టిందని ఒక ఓటరు విశ్వసించేలా చేయడంలో టీవీ ఛానెల్స్ మీకు తప్పక సహాయపడతాయి. అయితే తాను ఆదాయాన్ని ఆర్జిస్తున్నట్టు ఒక నిరుద్యోగిని మీరు ఎలా ఒప్పించగలరు? తమ ఆదాయం రెట్టింపు అయిందని రైతులను ఎలా నమ్మించగలరు? ఆర్థిక మంత్రిగారూ, మీరు శ్రద్ధ చూపుతున్నారో లేదో నాకు తెలియదుగానీ, అందుకు ఒక రాజకీయ వ్యూహమూ, దాన్ని పటిష్ఠపరచగల ఒక రాజకీయ యంత్రాంగమూ ఉంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌నే తీసుకోండి. రైతులకు లేదా నిరుద్యోగ యువతకు తోడ్పడే ఒక ప్రధాన సంక్షేమ పథకాన్ని ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌లో ప్రకటించేందుకు అవకాశముంది. అయితే ప్రస్తుత యూపీ అసెంబ్లీ ఎన్నికలు ఆ అంశాల గురించికాదు. అవి, 'మిస్టర్ జిన్నా', అయోధ్యలో ఆలయం, కాశీలో కారిడార్, సమాజ్‌వాదీ పార్టీ పాలనలో 'గూండా రాజ్' గురించి కదా. ఇదీ, విజయానికి తోడ్పడే చిట్కా: హిందూ– ముస్లిం ఉద్రిక్తతలు కొనసాగేలా చూడాలి. ధనబలం, కండ బలం, మీడియా మద్దతుతో కుల సంకీర్ణాలను కూడగట్టాలి. ఆంగ్ల భాషా నైపుణ్యంతో పనికిమాలిన అర్థ శాస్త్ర పాండిత్యాన్ని దూరంగా ఉంచాలి. పరిస్థితి చేయిదాటితే అదనపు రేషన్ కార్డుల జారీ, నగదు బదిలీ పథకాలు ఉండనే ఉన్నాయి కదా. ఒక అత్యంత కఠినతరమైన కార్యాన్ని సమర్థంగా నిర్వహించినందుకు ప్రతి టీవీ మేధావి వలే నేనూ నిర్మలా సీతారామన్‌కు సలాం చేస్తున్నాను. బడ్జెట్ ప్రక్రియను ఆమె ప్రతిభావంతంగా నిర్వహించినట్టు ప్రతి పది మందిలో ఎనిమిది మంది తప్పకుండా అంగీకరిస్తారని నాకు నిశ్చయంగా తెలుసు.

## ఆడపిల్లలు, మగపిల్లలు తేడా లేదు.. అరమరికలు



సీనియర్స్, జూని
యర్స్, భేదం లేదు
ర్యాగింగ్ అసలే లేదు
...
తెలియనే తెలి
యదు...
అందరం కలిసి ఆచి
న్నవయసులోనే అమ్మ
నాన్న,
దొంగ పోలీసు, రాజు మంత్రి ఆటలాడాము.
కోతి కొమ్మచ్చి, బిల్లం గూడు, చెడుగుడు, అచ్చనకాయ,
అల్లరి...అల్లరే అల్లరి...
అమ్మ కొడితే... రెండ్రోజులు పిన్నమ్మ యింట్లో దాక్కోలేదూ....!
అవన్నీ కళ్ళల్లో కదుల్తున్నాయ్ మిత్రమా!
చెరువు కట్టపైన కూర్చుని చిన్న పిల్లలందరం,...
మాస్టారు చెప్పిన పద్యాలు మళ్ళీ మళ్ళీ చెప్పుకోలేదూ!
చెరువు నీళ్ళలో విసిరిన రాయి .....
నీళ్ళ పైన తేలుతూ వెళ్తుంటే ఎంత ఆనందం.... ఎంత విజయ
గర్వం.
మళ్ళీ ఎప్పుడొస్తాయ్ మిత్రమా... ఆరోజులు కనుల విందుగా
వుండేవి. ఆ చేష్టలు.....
మంచిరోజులే..... భలే మంచి రోజులే... మళ్ళీ వస్తే
బావుణ్ణు...
ఏటిలో చెలిమ తీసి నీళ్ళు తాగలేదూ!ఃః–
ఇసుకలో ఇళ్ళు కట్టి సంబరపడలేదూ !....
ఆవు పైనెక్కి గుర్రమనుకొని స్వారీ చేయలేదూ..!
ఆరోజులు మళ్ళీ మళ్ళీ గుర్తొస్తున్నాయ్ మిత్రమా!...

## భలే మంచి రోజులు



అమ్మ గ్లాసులో పాలు
తీసుకొస్తే తాగ
కుండా
మంచం చుట్టూ
తిరిగిన రోజులు....
అక్కవేసిన ముగ్గును
కాలితో చెరిపేసి...
ఆమె కొట్టబోతే
నానమ్మ ఒళ్ళో
దాక్కోలేదూ!...
ఆరోజులు మళ్ళీ
మళ్ళీ తియ్యగా
మదిలో తిరుగుతున్నాయ్...
వర్షాకాలంలో కాగితపు బోటుచేసుకొని అదే నిజమని
అమాయకంగా ఆడుకోలేదూ...!
అదినానిపోయి మునిగి పోతే ఎంతో బాధ పడలేదూ..!
ఆ బాధలోప్రక్కనోడి బోటును తొక్కేయ్యలేదూ..!
సంక్రాంతి బట్టలేసుకొని అవి బాగున్నాయా?
అని వూర్లో సగం మందిని జడ్జిమెంట్ అడగ లేదు....
బాగున్నాయని చెప్పితే యింటి కొచ్చి సంతోషించలేదూ!....
తమ్ముడు, చెల్లి బట్టలు బాగా లేవని ఏడిపించలేదూ!....
సంక్రాంతి సంబరాలు, దీపావళి తారాజువ్వలు దసరా సరదాలు, రంజాన్, క్రిస్మస్,
గణేష్ నిమజ్జనాలు అప్పుడే బావుండేవి మిత్రమా!...
ఎన్ని సార్లు మసీదుకు, చర్చికెళ్ళి ప్రార్థనలు చేయలేదూ!....
చిన్న పిల్లలం కదా! గుళ్ళో ప్రసాదం రెండు సార్లు అడిగేవాళ్ళం ...
ఆభగా తినే వాళ్ళం....
మరపురాని మధురమైన రోజులు.. ..
మళ్ళీ గుర్తొస్తున్నట్టి భలే మంచి రోజులు....

..డాక్టర్.టి.సుధాకర్ రెడ్డి

# ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలి

## జిల్లా డిప్యూటీ వైద్యాధికారి జీవరాజ్



వికారాబాద్ బ్యూరో 04 ఫిబ్రవరి ప్రజాపాలన : కరోనా మహమ్మారి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ తీసుకోవాలని జిల్లా డిప్యూటీ వైద్యాధికారి జీవరాజ్ హితవు పలికారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో కోవిడ్ వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ జిల్లా వైద్యాధికారి జీవ రాజ్ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బాలలందరికీ వ్యాక్సిన్ పొందడంలో మీయొక్క భాగస్వామ్యాన్ని గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చైల్డ్ లైన్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా కరోనా నుండి అందరం రక్షించాలని రక్షణ పొందాలంటే టీకాలు వేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మొదటి, రెండవ వేవ్ లతో పోల్చుకుంటే మూడవ వేవ్ లో మరణాల సంఖ్యలో చాలా తేడాలు ఉన్నాయని చెప్పారు. దీనికి ప్రధాన కారణం అందరూ వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల శరీరంలో రక్షణ కణాల సంఖ్య పెరిగి కరోనా వైరస్ ను తట్టుకోగలుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే మీ వయసు బాలలందరికీ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మీరందరూ కూడా బాగస్వాములు అయితే 100% బాలలందరికీ టీకాలు వేయించడం తొందరగా పూర్తి చేయగలమని చెప్పారు. ఇక్కడ అవగాహన పొందిన ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో టీకాలు వేయించుకోని వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఇది ఒక సామాజిక విపత్తు కాబట్టి సమాజ భాగస్వామ్యం అవసరమని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులు బలమైన ఆహారం తీసుకున్నప్పుడే మంచి విద్యను పొందుతారని పేర్కొన్నారు. టీకాలు పొందడాన్ని వేగవంతం చేయడానికి మరిన్ని ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. దానికి జిల్లా వైద్య శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ జిల్లా బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ సిబ్బంది దేవ కుమారి నరసింహులు కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన హెూటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ గాంధీ, కార్యదర్శి బండి రమేష్



శేరిలింగంపల్లి ,-ప్రజా పాలన న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్ వి ఆర్ అశోక గ్రాండ్ ను తెరాస రాష్ట్రప్రధాన కార్యదర్శి బండి రమేష్ , కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్ , హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తెరాస నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు, సంజీవ రెడ్డి ,జనార్ధన్ రెడ్డి , బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, సంగారెడ్డి, మహేందర్,రవీందర్ రెడ్డి, ప్రవీణ్ ,జనార్దన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 6వ తేదీ ముష్టికుంట్ల లో బొమ్మగాని ధర్మభిక్షం శత జయంతి వేడుకలు



బోనకల్, ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి:ఈనెల 6వ తేదీన ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ శాసనసభ్యులు అమరజీవి బొమ్మగాని ధర్మభిక్షం శత జయంతి వేడుకలు జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు జక్కా నాగభూషణం,బంధం శ్రీనివాసరావు కోరారు. ముష్టికుంట్ల గ్రామంలో కల్లు గీత పారిశ్రామిక సహకర సంఘం కార్యవర్గ సభ్యులు సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన బొమ్మగాని ధర్మభిక్షం గీత పనివారు ల కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా, రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా అనునిత్యం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని కొనియాడారు. 1953 సంవత్సరంలో తాడి చెట్లకు పాట పెట్టి ప్రభుత్వానికి మొదలి పొన్ను ఈ కట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన పెద్ద ఉద్యమాన్ని నడిపి చివరికి పన్ను రద్దు చేయించారన్నారు. గీత పనివారుల కోసం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని పోరాటం చేసి సఫలీకృతుడయ్యాడని అన్నారు. అంతటి మహెూన్నత వ్యక్తి శత జయంతి వేడుకలు ముష్టికుంట్ల గ్రామంలో జరపడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సమావేశంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు దారగాని నాగేశ్వరరావు, డైరెక్టర్ దారగాని ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులు బంధం రంగయ్య బంధం నాగేశ్వరావు, బోయినపల్లి వెంకటేశ్వర్లు, బంధం వెంకన్న, కమిటీ సభ్యులు బంధం నాగేశ్వరావు, కొత్త మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల నిర్మూలనే లక్ష్యంగా కృషి

### తాండూరు రూరల్ సీఐ జలంధర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 04 ఫిబ్రవరి ప్రజాపాలన : గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాల నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు రూరల్ సీఐ జలంధర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు మత్తుపదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో స్థానిక ఎస్ఐ. విద్యా చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులతో అదేవిధంగా మండలం లోని సమస్త సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తాండూర్ రూరల్ సీఐ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలవాటు కొంచెం వ్యసనంగా మారి కొందరు యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలను క్షేత్రస్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామాలలోని రైతులు ఎవరైనా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలను నిల్వచేసి ఉంచినా రవాణా చేసిన లేదా పండించిన స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి సైదప్ప, ఉప తహశిల్దార్ వీరేష్ బాబు, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధర్నా చేసిన మాలమహానాడు



హైదరాబాద్ 3 ఫిబ్రవరి ప్రజాపాలన: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బేస్తవారం నాడు ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు భారత రాజ్యాంగం పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్లు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, శాసనం ద్వారా నిర్మితమైన రాజ్యాంగం పట్ల వినయ విధేయతలతో ప్రవర్తిస్తానని చెప్పి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న కేసీఆర్ ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చాలి అని వ్యాఖ్యానించడం రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థలో లోపముంటే నిందించాల్సింది రాజ్యాంగాన్ని కాదు, దానిని అమలు పరిచే పాలకులదే తప్పు అవుతుంది అని ఆనాడే చెప్పారు. రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా వ్యాఖ్యానించిన కేసీఆర్ తక్షణమే దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కరణం బాల కృష్ణ, వైస్ చైర్మన్ బాల కిషన్, వైస్ చైర్మన్ వినోద్ కుమార్, వైస్ చైర్మన్ చెరకు రాంచందర్, కో కన్వినర్ మోహన్, కో కన్వినర్ జి రమేష్, శేఖర్ మరియు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ అభినందన సభలో నిధుల గోల



వికారాబాద్ బ్యూరో 04 ఫిబ్రవరి ప్రజాపాలన : వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలిచామని వార్డు కౌన్సిలర్లు చిట్యాల అనంత రెడ్డి రత్లావత్ చందర్ నాయక్ జైదుపల్లి మురళి లు అన్నారు. ఇచ్చిన హామీల మేరకు మా వార్డులో అభివృద్ధి పనులు పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించి ఉంటే అభివృద్ధి చేసి చూపించే వాళ్ళమని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ గా గెలిచి రెండేళ్లయినా అభివృద్ధి పనులు చేపట్టకపోతే వార్డులో తిరిగే పరిస్థితి ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనైనా ప్రతి వార్డుకు ఎక్కువ నిధులు కేటాయించే టట్లు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నియామకమైన సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపల్ పట్టణానికి ఎక్కువ నిధులు వచ్చేటట్లు కృషి చేయాలని కోరారు. జిల్లా కు వికారాబాద్ మున్సిపల్ గుండెకాయ లాంటిదని గుర్తు చేశారు. వికారాబాద్ మున్సిపల్ లో విలీనమైన గ్రామాల పరిస్థితి అతి దుర్భరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. విలీన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఏ ఉద్దేశంతో మున్సిపల్ లో చేరితే మూలకు పడేశారని అసహనం వ్యక్తం చేశారు.

## పట్లూరు తండా పెద్దదిక్కు బిక్కుబాయి కన్నుమూత

### పట్లూరు సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్




వికారాబాద్ బ్యూరో 04 ఫిబ్రవరి ప్రజాపాలన : పట్లూరు గ్రామానికి అనుబంధ గ్రామంగా ఉన్న పట్లూర్ తండా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన తండా పెద్దదిక్కు బిక్కుబాయి గుండెపోటుతో మృతి చెందారని గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్లూర్ తండాకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అంత్యక్రియలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పట్లూరు తండా అభివృద్ధికి గత 60 సంవత్సరాలుగా ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. బిక్కుబాయి తండావాసుల అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు ఆలోచించే వారని తండావాసులు స్మరించారని స్పష్టం చేశారు. తండా వాసులకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేసే వాడని సర్పంచ్ గుర్తుచేశారు. బిక్కుబాయి తండా వాసులకు కొండంత అండగా నిలిచే వాడని పేర్కొన్నారు. తండా గ్రామ పెద్దను కోల్పోయినందుకు తండావాసులు అందరూ శోకసముద్రంలో మునిగారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవి, వార్డ్ మెంబర్ సునీల్, నాయకులు ప్రభు, నాగేష్, రమేష్, నీలకంఠం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ కారణంగా అనాథలైన కాపు చిన్నారులకు చేయూత



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :కోవిడ్ కారణంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. అలాంటి వారిలో అనాథలైన వారికి చేయూతను అందించేందుకు కాపు సంక్షేమ సేన తెలంగాణ అభ్యర్థన మేరకు సోచో యుఎస్ఏ ఇండియా ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో దాదాపు 18 మంది కాపు విద్యార్థులకు 50 వేల చొప్పున, కాపు కులం లోని నిరుపేద విద్యార్థులకు ఇంటర్ 10 వేలు, డిగ్రీ 15 వేలు, ఆపై ఉన్నత చదువులు చదివే వారికి 25 వేల చొప్పున మొత్తం 30 మంది విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం , ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క ఓం ప్రకాష్ , కాపు సంక్షేమ సేన గౌరవ సలహాదారులు బూరగడ్డ శ్రీనాథ్ హాజరై బాధితులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఓం ప్రకాష్ , కాపు సంక్షేమ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ఏసు బాబు , కాపు సంక్షేమ సేన వెల్ఫేర్ వింగ్ అధ్యక్షులు ఆకుల రమణ మూర్తి , గౌరవ సలహాదారులు కెఎస్ఎన్ మూర్తి, కాపు సంక్షేమ సేన ప్రధాన కార్యదర్శి ఉదయ్ భాస్కర్ , తెలంగాణ కాపు సంక్షేమ సేన ఐటీ కన్వీనర్ శ్యాంపసాద్ బండికల్లు , ఉపాధ్యక్షులు సత్యబాబు , అడపా సూర్య చంద్ర భాస్కర్ , సంయుక్త కార్యదర్శి నీహారిక నాయుడు , మహిళ వింగ్ కో కన్వీనర్ సుబ్బలక్షి , రామ కృష్ణ తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించాలి: పిఆర్ ఇ.ఎన్.సి



హైదరాబాద్ 4 ఫిబ్రవరి ప్రజాపాలన: దృశ్య మరియు శ్రవణ మాధ్యమం ద్వారా సిమెంట్ రోడ్ల పనులను పి.ఆర్, ఇ.యన్.సి సమీక్షించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పరిపాలన ఆమోదం పొందిన సిమెంట్ రోడ్లు మురికి కాలువలు మరియు స్మశాన వాటికలు మొదలగు పనులపై పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఇంజనీర్- ఇన్- చీఫ్ ఎ.జి.సంజీవరావు దృష్య మరియు శ్రవణ మాధ్యమం ద్వారా శుక్రవారం సాయంత్రం 3 గంటలకు సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల్లో నూతన సాంకేతిక విధానాలను అమలు చేయాలని చెప్పారు.సిమెంట్ రోడ్ల లో గ్రూవ్ కట్టింగ్ ను ప్రతిపాదించాలన్నారు. గతంలో వాడిన మాస్టిక్ పాడ్ పద్ధతికి స్వస్థి పలకాలన్నారు. యం-30 స్ట్రెంత్ నాణ్యత కలిగిన సిమెంట్ రోడ్ల ను వేయాలన్నారు. అంతకు తక్కువ నాణ్యత గల పనులను చేయించ వద్దన్నారు. నాణ్యత లోపిస్తే క్షేత్ర స్థాయిలో పనిచేసేవారే బాధ్యులని గుర్తు చేశారు.సిమెంట్ రోడ్ల నాణ్యత విషయం లో ముందు గానే సర్పంచ్ లకు సంబంధిత ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులకు అవగాహన కల్పించాలని కోరారు.సిమెంట్ రోడ్ల ను వేసే మేస్త్రీ లకు కూడా నాణ్యత ప్రమాణాల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.వాటర్ సిమెంట్ రేషియో ను తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లా మరియు డివిజన్ స్థాయిలో గతంలో మేస్త్రి లకు సిమెంట్ పనుల నాణ్యత ప్రమాణాల విషయంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిమెంట్ రోడ్ల నాణ్యత విషయం లో తప్పు చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. నాణ్యత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ చీఫ్ ఇంజనీర్ గజం సీతారాంలు వివిధ రీజియన్ ల సూపరింటెండింగ్ ఇంజనీర్ లు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి కాలెండరు అవిష్కరణ



జన్నారం రూరల్ ఫిబ్రవరి 04 ప్రజాపాలన:- మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతి కాలెండరం సర్పంచ్ జాడి గంగాధర అవిస్కరణ చేయడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా అయన శుక్రవారం మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామపంచాయతి కార్యాలయం అధికారులు ప్రజాప్రతినిధులు కాలెండరు అవిస్కరించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అసుమురి పద్మ, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి....

### సామాజిక సేవ రత్న భేరీ రామ్ చందర్ యాదవ్



శేరిలింగంపల్లి- ప్రజాపాలన/ న్యూస్ :నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ చౌరస్తాలో శివ అనే యువకుడు నిర్వహిస్తున్న చాయ్ ఘర్ ను సందర్శించిన భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తనకు తానుగా స్వయం ఉపాధి కల్పించుకొని శివ ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. సరైన ఉద్యోగాలు లేని నిరుద్యోగులు కూడా వ్యాపారాలలో అడుగు పెట్టి అభివృద్ధి చెందాలని కోరారు. సమాజంలో యువత తమ కాళ్లపై తాము నిలబడాలని అన్నారు.స్వశక్తి తోనే ఎదగాలని సూచించారు. ఈ వ్యాపారంలో శివ అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు శివ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు మధు రంజిత్ రెడ్డి మహేష్ గౌడ్ శ్రీశైలం యాదవ్ కొడకంచి

# మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



మధిర ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్ నందు శుక్రవారం నాడు మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నామండల ,పట్టణ కాంగ్రెస్ మరియు యువ జన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం సీఎం కేసీఆర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి నూతన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలని రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం బాధ్యత లేకుండా గౌరవం లేకుండా అనుచిత వ్యాఖ్యలు వెనకకు తీసుకొని క్షమాపణ చెప్పాలని అలాగే సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈరోజు మధిర మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి లో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనను తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది అటువంటి పవిత్రమైనటువంటి రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను మరియు రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్యా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ బాజీ పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షైక్ జహంగీర్ అలీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ అయులురి సత్యనారాయణ రెడ్డి సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు షేక్ మహమ్మద్ అలీ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలం శ్రీనివాస్ ఎన్ బండారు నరసింహారావు మాగం ప్రసాద్ మోదుగు బాబు మైలవరపు చక్రి గద్దల వినయ్ బొర్రా శ్రీనివాస్ పుట్టా పుల్లారావు ఏస్కె జకీర్ డి సురేష్ కె సురేష్ కె బోస్ సాయి సిద్దు పాల్గున్నారు

## భారత రాజ్యాంగం అవమానించిన కెసిఆర్ పతనం ప్రారంభం



ఎర్రుపాలెం ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడు గ్రామంలో రాజ్యాంగం మార్చాలని కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పాలాభిషేకం చేయటం జరిగింది. కార్యక్రమానంతరం కూరపాటి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగం అవమానించిన కేసీఆర్ తప్పక పతనం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తక్షణమే బేషరతుగా దేశ జనాభాకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట నారాయణ గారు, %మీఖీ% మధిర ఇంచార్జి కూర పార్టీ సునీల్ కుమార్ మాదిగ, ఊటుకూరు రత్నాకర్ మాదిగ శ్యామ్ మాదిగ. పెగళ్ళపాడు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాజ్యాంగ విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు నిరసన



మేడిపల్లి, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగ విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు దువ్వల రమేష్ ఆధ్వర్యంలో ఉప్పల్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దువ్వల రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ అహంకార ధోరణిని ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 రాయటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధించిందని, అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు భారత రాజ్యాంగం మార్చాలి అని చెప్పటం అత్యంత దుర్మార్గపు ఆలోచన మంచి పద్ధతి కాదన్నారు.కేసీఆర్ కుటుంబం మొత్తం భారత రాజ్యాంగం ద్వారానే అధికారం హస్తగతం చేసుకొని, అనేక మోసాలతో, మాయమాటలతో దద్దెనెక్కి రాజ్యాంగం మార్చమని అనటం కేసీఆర్ తన పతనానికి నాందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పదవి స్వీకరించేటప్పుడు భారత రాజ్యాంగ పై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగ విలువలను కాపాడుతానని ప్రజలకు చెప్పి నేడు ఆ రాజ్యాంగాన్నే మార్చలనడం అవివేకం అవుతుందన్నారు.వెంటనే ముఖ్యమంత్రి తన మాటలు వెనక్కి తీసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేదంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శామీర్ పేట ధర్మారెడ్డి, ఏసూరి యాదగిరి, రావుల బాలకృష్ణ గౌడ్, రేవల్లి రాజు, శిల్పా రెడ్డి, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఫణిందర్, సింగారం కార్తీక్, శ్రీధర్ల జాన్, శ్రీధర్ గుప్తా, రామారావు, సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్ధిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## రామంతాపూర్ పెద్ద చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ భీమ్ దీక్ష



మేడిపల్లి, ఫిబ్రవరి 4 (ప్రజాపాలన ప్రతినిధి) :భారత ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రెస్ మీట్ లో సీఎం కేసీఆర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని కించపరచినందుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ సూచనలతో రామంతాపూర్ పెద్ద చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక డివిజన్ దళిత మోర్చా అధ్యక్షులు పడిగెం నాగేష్ ఆధ్వర్యంలో బిజెపి భీమ్ దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరిని చేతన హరీష్, డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, బిజెపి సీనియర్ నాయకులు మేక బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, తాళ్ల బాలకృష్ణ, వేములవెంకట్ రెడ్డి, వేముల తిరుపతయ్య, రాపోల్ మహేందర్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, సంజయ్ పటేల్, పెంటం శైలేందర్, పత్రీ శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, పలుగుల అంజయ్య పటేల్,అల్లాడి నిరంజన్ గౌడ్, మషి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాపోలు సాయినాథ్, తమ్మలి రవి, కల్మకల్ల లింగం, ముసిగంపల శివ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా హైకోర్టు జడ్జిగా జోగాన్ పల్లి వాసి



కోరుట్ల, ఫిబ్రవరి 04 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణా హైకోర్టుకు 12 మంది కొత్త న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం తెలిపిన సుప్రీంకోర్టు కొలీజియం.ఏడుగురు న్యాయవాదులు, ఐదుగురు జ్యూడిషియల్ ఆఫీసర్లను జడ్జిలుగా సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.ఇందులో జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని జోగన్‌పల్లి గ్రామనికి చెందిన ఏనుగు సంతోష్‌రెడ్డి హైకోర్టు జడ్జిగా నియమకం అవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఏనుగు సంతోష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగునారాయణ రెడ్డి, లింగమ్మలకు జన్మించారు. జగిత్యాల ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో గ్రాడ్యుయేషన్, అనంతపురం ఎస్కే యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ లా పూర్తి చేశారు.1985లో బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయి కరీంనగర్ జిల్లా కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు.1991లో జిల్లా మున్సిఫ్‌గా ఎంపికై సీనియర్ సివిల్ జడ్జిగా, జిల్లా జడ్జిగా పదోన్నతులు పొందారు. అదనపు జిల్లా జడ్జిగా సిద్దిపేట,రంగారెడ్డి జిల్లాల్లో పనిచేశారు. 2018లో ఉమ్మడి రాష్ట్రంలోను, అనంతరం తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2018లో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీగా, 2019 నుంచి తిరిగి న్యాయశాఖ కార్యదర్శిగా నియమితులై కొనసాగుతున్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన



రాయికల్ ,ఫిబ్రవరి 4బీ(ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండల కేంద్రంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలోస్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహానుభావుడు రచించిన రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంలో సమానత్వం, స్వేచ్ఛ, హక్కులు, డాక్టర్ అంబేద్కర్ కల్పించాడనే అట్టి వ్యవస్థలన్నింటికీ మూలకారణమైన రాజ్యాంగం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగ ప్రక్షాళన చేయా లని ,భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని విషం కక్కుతూ మతోన్మాదుల శక్తుల చేతిలో లో కీలుబొమ్మలు గా మారి రాజ్యాంగాన్ని అపహాస్యం చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చూస్తున్నారు. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్న కేసీఆర్ ఇప్పుడు రాజ్యాంగాన్ని ప్రక్షాళన చేయాలని అన్నారంటే ఆయన ద్వంద వైఖరి కి నిదర్శనమే , ఇకనైనా కేసీఆర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు .ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఎంతటి శక్తులు నైనా ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో మోసారపు శ్రీకాంత్, కొడిమ్యాల రామకృష్ణ, సింగని సతీష్ , బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు బన్న సంజీవ్, గుడికందుల దీపక్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రజాపాలన జాతీయ దినపత్రిక పాత్ర అభినందనీయం

### క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు




కోరుట్ల,ఫిబ్రవరి 04 (ప్రజాపాలన ప్రతినిధి):ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రజాపాలన జాతీయ దినపత్రిక పాత్ర అభినందనీయమని జగిత్యాల జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన జాతీయ దినపత్రిక, స్నేహా టీవీ 2022 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్రజాపాలన పత్రిక యజమాన్యానికి విలేఖరులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో చీఫ్ బోడ మనోహర్ నంద మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన నాలుగవ స్థంభం భాధ్యతను ప్రజాపాలన జాతీయ దినపత్రిక అంకిత భావంతో నెరవేరుస్తుందన్నారు.ప్రజాస్వామ్య విలువలను పెంపిందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ,స్నేహ టీవి, మాస్టర్ కీ ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో చీఫ్ బోడ మనోహర్ నంద,కోరుట్ల రిపోర్టర్ ఇంద్రాల హరీష్, ఇబ్రహీంపట్నం రిపోర్టర్ మద్ధనపెల్లి నాగేష్,మల్లాపూర్ రిపోర్టర్ వట్టిమల్ల వెంకట స్వామి లు పాల్గొన్నారు .

## భారత రాజ్యాంగం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కోరుట్ల, ఫిబ్రవరి 04 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని దళితులందరూ కలిసి భారత రాజ్యాంగం పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.భారత దేశ రాజ్యాంగం చాలా గొప్పది అని, ఈ రాజ్యాంగం కల్పించిన హక్కులతో కేసీఆర్ సీఎం అయ్యారు అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణను సాధించామన్న విషయాన్ని మర్చిపోకూడదని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలి అని అవమానించే మాటలు మాట్లాడినందుకు, రాజ్యాంగాన్ని అవమానించడం అంటే అంబేద్కర్ అవమానించి నట్టు అని గ్రామంలోని దళితులంతా ఏకమై అంబేద్కర్ విగ్రహం వద్ద కెసిఆర్ బొమ్మ దిష్టి బొమ్మ దహనం చేశారు.

## ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరోనా రెండవ డోసు వాక్సినేషన్ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా 4 ప్రజాపాలన ప్రతినిధి:ఆలేరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు కరోనా రెండవ డోసు టీకాలు వేయడం జరిగింది.ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ డోసు టీకాలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, శారాజీపేట వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. గత నెలలో మొదటి డోసు వేసుకున్న అర్హత కలిగిన విద్యార్థులందరికీ శుక్రవారం నాడు రెండవ డోసు వ్యాక్సిన్ పాఠశాలలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. నారాయణ మాట్లాడుతూ... అర్హత కలిగిన విద్యార్థులందరూ దాదాపుగా కరోనా వ్యాక్సిన్ వేసుకోవడం జరిగిందని తెలిపారు. వ్యాక్సినేషన్ మనకు అత్యంత భద్రతనిస్తుందని, అందరు కూడా వ్యాక్సినేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక శారాజిపేట ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్వర్ణలత, అనిత, విజయ. ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ మాస్క్ ధరించడం భౌతిక దూరం పాటించడం చేతులను ఎప్పటికప్పుడు శుభ్ర పరచు కోవడం లాంటి చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తూ కరోనా వ్యాప్తి జరగకుండా చూసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు శ్యామ్ సుందరి, శేఖర్, హరినాథ్ రెడ్డి, యోగేశ్వరరావు, నవీన్, సాంబశివ, మురళి, సత్యనారాయణ, వేణు, స్వర్ణలత, లక్ష్మమ్మ, కవిత, తిరుపతి పాల్గొన్నారు.

## బ్యూటీ సెలూన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి -ప్రజా పాలన/ న్యూస : డివిజన్ పరిధి లోని జర్నలిస్ట్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్లామర్ బ్యూటీ సెలూన్ షాప్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తెరాస నాయకులు నాయి నేని చంద్రకాంత్ రావు , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## తొలిపొద్దు

మా ఇంటికి చుట్టాలు వస్తే మాకు ఎంతో సంతోషంగా వుండేది. మక్క గడక, అనపపప్పు బదులు వరి అన్నం, కోడిగుడ్డు లేదా కూరగాయలు వండేది అమ్మ. చుట్టాల కోసం ప్రత్యేకంగా వంట చేసేది. వాళ్ళు తినకముందు మమ్మల్ని తినమని గారాబం చేసేది. మక్కగడకతో తినమంటుందని ఆకలి లేదని ఆటలకు పరుగెత్తి చుట్టాలు భోజనానికి కూర్చున్నాక ఆకలి అంటూ అల్లరి చేసే వాళ్ళం. దాంతో నెత్తిమీద ఒక దెబ్బవేసి వాళ్ళ పక్కన కూర్చోబెట్టి వరి అన్నం వడ్డించేది.

మాకు చెప్పులు వుండేవి కావు. ఎండాకాలంలో కాళ్లు బాగా కాలేవి. వానాకాలంలో బురదలో కాళ్లు నాని వేళ్ల సందులో పుండ్లు అయ్యేవి. ఏడాదికి సరిపడే ధాన్యాలను ఆయా సీజన్లలో ఒకే సారి కొని కుండల్లో నిల్వ చేసుకునే వాళ్లం. ఉల్లి గడ్డలను ఆరపోయడానికి చాలా స్థలం తీసుకునేది. ఎప్పుడు రెండు, మూడు కోళ్లలను సాదే వాళ్లం. పండుగలకు కోళ్లు కోసుకునే వాళ్లం. సంక్రాంతికి సకినాలు చేసుకునే వాళ్లం. దసరాకు మాంసం, గారెలు, కల్లు, సారా తాగేవాళ్ళం.

మేము మక్కగడక నుండి వరి అన్నానికి, నువ్వుల నూనె నుండి పల్లి నూనెకు మారడం వెనుక మా ఇష్టాయిష్టాల కన్నా సామాజిక పరిణామాల ప్రభావమే ఎక్కువ. నూనె మిల్లులు వచ్చాక పల్లి నూనె కోసం పంటలు పెరిగాయి. నువ్వుల పంట, ఆముదాల పంట తగ్గింది. కరెంటు వచ్చాక డీజిల్ పంపులు వచ్చాక బావులు తవ్వి పెరళ్లను పొలాలుగా మార్చి వరి పండించారు. అలా వరి ధాన్యం పంట పెరిగింది. తరువాత నీళ్లు లేని మిర్చి పండించడం మొదలైంది. పత్తి, జొన్న క్రమంగా తగ్గాయి. మక్కలు మాత్రం అలాగే కొనసాగాయి.

మక్క గడక మా నిత్యాహారం. మొక్కజొన్నలు విసుర్రాయితో విసిరి, చాటతో పొతం చేస్తే ఒకవైపు పిండి, ఒకవైపు గడక వేరయ్యేది. గడకను ఉప్మాలా ఎసరు పెట్టి వండేవాళ్ళు. కాస్త అనపపప్పు కారం, మామిడికాయ తొక్కు (మామిడి ఆవకాయనే మేం తొక్కు అంటాము) వేసుకొని తినేవాళ్ళం. అమ్మ మక్క పిండితో, జొన్నపిండితో, రేషన్ కార్డు మీద ఇచ్చే గోధుమలను పిండిపట్టించి రొట్టెలు చేసేది.

ఆముదపు దీపం, ఆ తరువాత కిరోసిన్ దీపాల వెలుగులో రాత్రి చదువుకోమంటూ పురమాయించేది. మాతో పాటు తాను పనిచేస్తూ, బీడీలు చేస్తూ మెళకువతో వుండేది.

1950-60ల్లో స్థానికంగా తెల్లజొన్నలు, పచ్చ జొన్నలు, మక్కలు, పెసలు, కందులు, అనుములు, శనగలు, పల్లికాయలు, ఆముదాలు, నువ్వులు, తోటమిర్చి, పసుపు, ఉల్లిగడ్డలు, ఎల్లిగడ్డలు, ధనియాలు, ఆవాలు, మెంతులు పండించే వాళ్లు. పెరడు దడి వెంట బీర, సొర, కాకరకాయ, చిక్కుడు, బోడ కాకరకాయలు తీగలు పారించే వాళ్లం. ఇళ్ల పందిరికి పాదులతో కూరగాయలు పెంచే వాళ్లు. వరి పొలం వున్న చోట వరి తప్ప ఏది పండించేది కాదు. కానీ పెరళ్లలో మడివెంట బంతి, చామంతి, రకరకాల పూల చెట్లు పెంచే వాళ్లు. ఎంత చిన్న పెరడు వున్నప్పటికీ ఒక మడి చొప్పున అన్ని రకాల ధాన్యాలు పండించే వాళ్లు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## గోవిందపురం ఏ గ్రామంలో రైల్వే లైన్ కొరకు పరిశీలన



బోనకల్ ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని శుక్రవారం నాడు గోవిందాపురం ఏ గ్రామంలో రైల్వే మూడు లైన్ కోసం సర్పంచ్ బాగం శ్రీను వాసరావు మరియు బోనకల్ మండలం రేవేన్యూ అర్ ఐ గారు సత్యనారాయణ, పిల్డ్ సర్వేయర్ పావని మరియు రైతులు భూమి లో ఉన్న చెట్ల ను గ్రామ పంచాయితీకి సంబంధించిన కరెంట్ స్తంభాలు లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు గ్రామ పెద్దలు బాగం నాగేశ్వరరావు, భాగం ప్రణీత్ నాయుడు, ఎన్ ఆర్ ఐ రాకేష్, షేక్ ఖాశీం, గ్రామ పంచాయితీ వర్కర్ దార సురేష్ మరియు గ్రామ పంచాయితీ ఎలక్ట్రిషన్ పోట్టపింజర గోపి, రెవేన్యూ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కించపరిచిన కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి: మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



హైదరాబాద్ 3 ఫిబ్రవరి ప్రజాపాలన:భారత రాజ్యాంగాన్ని కించ పరిచిన కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి అంటూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావుబేస్తవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దహన సంస్కారములు గాంధీభవన్ సమీప ప్రధాన రహదారి పైన నిర్వహించడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ రచించిన రాజ్యాంగ రచనలను కేసీఆర్ తప్పు పట్టి కొత్త రాజ్యాంగం కావాలని విజ్ఞప్తి చేయడం సిగ్గు చేటన్నారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటు తో అభివృద్ధి ఎక్కువ అవుతుందని అంబేద్కర్ మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు భారత రాజ్యాంగం ఎంతో ఉపయోగపడింది అన్న కేసీఆర్ నేడు బారత రాజ్యాంగాన్ని కించపరచడం అత్యంత బాధాకరం అని అన్నారు. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు దేశం లోని కోట్ల ప్రజలను కించపరిచే విదంగా ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు.భారత రాజ్యాంగాన్ని మర్చాలి అనుకుంటున్న కేసీఆర్.... తెలంగాణ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి ని మార్చలనే అనుకుంటున్నారనే సంగతిని గుర్తు చేశారు. కేసీఆర్ వెంటనే బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కులాలకు మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి కో ఆర్డినేటర్ నీలం పద్మ. వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి. హైదరాబాద్ ప్రెసిడెంట్ కవిత. నల్గొండ జిల్లా ప్రెసిడెంట్ మాధవి. రాధ. దుర్గా రాణి లక్ష్మి సుభాషిని దుర్గా స్వరూప కృప షహనాజ్. హిర్రత్ మొదలుగా మహిళలు వివిధ జిల్లాల నుంచి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మెదక్ పిఆర్ సూపరింటెండింగ్ ఇంజనీర్



హైదరాబాద్ 3 ఫిబ్రవరి ప్రజాపాలన: ఆందోల్ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మెదక్ రీజియన్ పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.కనకరత్నం బేస్తవారం నాడు నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులను తనిఖీ చేశారు.ఇందులో బాగంగా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా మంజూరైన రోడ్డు పనికరాస్ గుర్తి పిడబ్ల్యుడి రోడ్డు నుండి కర్నాటక బార్డర్ వయా మోర్గి షాపూర్ రోడ్డు దాదాపు 6 కిలోమీటర్ల పనిని తనిఖీ చేశారు. వేసిన వెట్ మిక్స్ కంకర పైన నీల్లు పట్టించాలని క్యూరింగ్ సక్రమంగా చేయించాలని సంబంధించిన అధికారులకు సూచించారు.రోడ్డుకు ఇరు పక్కలకు వేసే మట్టి లో పెద్ద సైజులో రాల్లు ఉన్నాయని అలాంటి వాటిని తొలగించి మట్టిని సరైన కొరత ప్రకారం పరిచి రోలింగ్ చేయించాలని అధికారులకు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి నాణ్యత పర్యవేక్షణ నిపుణుల తనిఖీలు ఉంటాయి కావున నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.తదుపరి శంకరం పేట్ (ఆ) మండలం లోని రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. మండల కేంద్రము పరిధిలో పాత్రికేయులకు కేటాయించిన ఇల్లును తనిఖీ చేశారు. హై వే పక్కనే ఉన్న 100 ఇల్లును కూడా తనిఖీ చేశారు.సకాలంలో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు.పంచాయతీ రాజ్ శాఖ ఆందోల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్కా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.కొండయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్.రాకేశ్ కుమార్, అల్లాదుర్గ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్,యం.రోషన్ రెడ్డి జి.నర్సింహా రెడ్డి ఆఫీస్ సిబ్బంది తదితరులు వెంట ఉన్నారు.

## కార్పొరేట్లకు కొమ్ము కాసేలా బడ్జెట్




ఇబ్రహీంపట్నం పిబ్రవరి 3 ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల కేంద్రంలో సీపీఎం యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కోర్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి,పేద ప్రజలు , రైతులు,కార్మికులువేతనం పై ఆధారపడిన వారిని మోసం చేసిందన్నారు కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా బడ్జెట్ తీసుకొచ్చారని ధ్వజమెత్తారు ఈ బడ్జెట్ దేశంలోని 140 కోట్ల మోసం చేసే బడ్జెట్ గాఅభివర్ణించారు విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు బడ్జెట్ నిధులు తగ్గించింది అన్నారు ఉపాధి మీదేనే బతికే సంఘటిత రంగానికి చేతివృత్తులకు అట్టడుగు వర్గాలకు, ఏదోరకంగా ఉపసహారణ%శీ% కలిగించే పద్ధతిలో బడ్జెట్ ఉండాలని కోరారు. ఈ బడ్జెట్ ప్రజలకు అనుగుణంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాలని చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోని, భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. లేనియెడల సిపిఎం పార్టీ దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తుందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, పార్టీ మండల కమిటీ నాయకులు పెరమండ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, మల్లేష్, కావలి జగన్, వెంకటయ్య, జంగయ్య, శ్రీమన్నారాయణ, లాజర్, జంగయ్య,చందు నాయక్, విప్లవ్ కుమార్, మంతన్ గౌరెల్లి ఉపసర్పంచ్ రమేష్ నాయక్,బర్లమల్లేష్,జంయ్య, కుమార్,పార్టీకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యం లో క్యాంపెయిన్ ఇతర జిల్లాల నుండి మండలానికి వొచ్చిన ఉపాధ్యాయులకు సంఘం లోకి స్వాగతం





మధిర ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండల శాఖ ప్రి ఆర్ ఆర్ టి యు యు ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మండలంలోమనఊరు-మన బడి కార్యక్రమం తో ప్రభుత్వ పాఠశాలలకు మంచి రోజులుకేంద్ర బడ్జెట్ లో ఆదాయపు పన్ను లో వేతన జీవులకు ఊరట కల్పించక పోవడం శోచనీయం317 జి.ఓ ద్వారా ఇబ్బందులకు గురవుతన్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాల్సిందేPRTU జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు317 జి.ఓ ద్వారా ఇతర జిల్లాలనుండి మధిర మండలానికి నూతనం గా వొచ్చిన ఉపాధ్యాయులను కలిసే నిమిత్తం ఈ రోజు %ూ=ుఖ% మధిర మండల శాఖ ఆధ్వర్యం లో మండలం లో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రవికుమార్,కిరణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భం గా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్ని బలోనేతం చేసే దిశగా లిమన ఊరు-మన బడిలి కార్యక్రమాన్ని చేపట్టడం హర్షించదగిన పరిణామం అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదాయ పన్ను స్లాబ్స్ లో మార్పు చేయకుండా ఉద్యోగులను నిరాశకు గురిచేసిందని తెలిపారు.317 జి.ఓ తో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారి అప్పీల్స్ ను తక్షణమే పరిష్కరించాలని కోరారు.నూతనం గా లిమండలానికి వొచ్చిన ఉపాధ్యాయులు చేరడం స్వాగతిఆస్తున్నామనిలి,వారికి మండల,జిల్లా శాఖలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారుఈ రోజు మండలం లోని అందరి ఉపాధ్యాయులకు లి2021-2022 ఇన్ కం టాక్స్ వివరాలతో కూడిన ఫారాలనులి అందజేసినట్లు పేర్కొన్నారు. లిక్యాంపేయిన్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట.జయరాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాసరావు,సీనియర్ భాద్యులు కొలగాని.ప్రసాదరావు మండల భాద్యులు పిల్లి.నరసింహారావు,ఎం.కృష్ణయ్య,తెల్లమేకల.శ్రీనివాసరావు,ఎన్. లూఖ్య తదితరులు పాల్గొన్నారులి.

## యువత మత్తుకు బానిస కావద్దు

### అవగాహన సదస్సులో పాల్గొన్న రూరల్ ఎస్ఐ ప్రియాంక



మధిర ఫిబ్రవరి 4 ప్రజా పాలన ప్రతినిధి :యువత డ్రగ్స్, గంజాయ్, మత్తు వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని రూరల్ ఎస్ఐ ప్రియాంక అన్నారు. మండల పరిధిలోని మునగాల జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజ్ యువతకు అవగాహన సదస్సులో ఆవె మాట్లాడారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రగ్స్ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, రుర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిపోర్టర్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఇబ్రహీంపట్నం పిబ్రవరి తేది 4 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ మంచాల మండలం పరిధిలో లోయపల్లి గ్రామానికీ చెందిన కొర్ర శంకర్ యస్విబిసి భక్తి చానల్ ,మీడియా విలేకర్ లోయపల్లి గ్రామ నివాసి కోర్ర శంకర్ గుండె పోటుతో మరణించిన్న వారి కుటుంబ సభ్యులకు లోయపల్లి గ్రామ గిరిజన సంఘం గ్రామ కమిటి ఆద్వర్యంలో ఆర్థిక సహాయంగా 44800..రూపాయలు నాలబై నాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు నగదు సహాయంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మంచాల మండలం మాజీ యంపిపి గిరిజన సంఘం జిల్లా అద్యక్షులు కోర్ర శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ కోర్ర మెరీతిరాం నాయక్, గిరిజన సంఘం మండల నాయకులు కోర్ర గణేష్ నాయక్, కోర్ర రవీందర్, మేగవత్ సీతారాం కోర్ర రాజు కోర్ర బాలు యం శ్రీను కాట్రోత్ లక్ష్మణ్ కోర్ర రాజు అనేక మంది గిరిజన సంఘం నాయకులు పాల్గొని శంకర్ గారికి నివాళ్లు అర్పించారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలన్న అన్న కేసీఆర్ ను మార్చాలి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 4 ప్రజాపాలన ప్రతినిధి : యాచారం మండలం పరిధిలో కొత్తపల్లి గ్రామంలో కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, రాజ్యాంగాన్ని మార్చాలి అని వ్యాఖ్యానించిన కేసీఆర్ తీరును నిరసనగా ఈ రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి భారత రాజ్యాంగాన్ని అవమానపరిచిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు,భారత దేశ ప్రజలకు క్షమాపణ కోరాలని కెసిఆర్ బుద్ధి మార్చుకోవాలని పెద్దఎత్తున నినాదాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.లిఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, కావాలి జగన్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు డా.చిక్కుడు గుండాలు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కంబాలపల్లి జంగయ్య మాజీ సర్పంచి వెంకటయ్య మాజీ ఎంపిటిసి బాలయ్య ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి కృష్ణ కంబాలపల్లి జంగయ్య కెవిపిఎస్ నాయకులు తలారి యాదయ్య, పోలే పెద్ద శివ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సత్యనారాయణ చిక్కుడు శేఖర్ ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు విప్లవ కుమార్ ఎస్ఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు శివప్రసాద్, గుడ్ల రమేష్, కంబాలపల్లి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ వారసులు దళిత బహుజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "శిధిలావస్థలో జెండా గుడా ప్రభుత్వ పాఠశాల": డివైఎఫ్ఐ, పిడిఎస్యు



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 04 (ప్రజాపాలన, ప్రతినిధి) : శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలని, డివైఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, పిడిఎస్యు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, లు అన్నారు. గురువారం మండలంలోని జెండా గుడా గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, పిడిఎస్యు, నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న" జెండా గుడా గ్రామ ప్రభుత్వ పాఠశాల" గత కొన్ని సం. లుగా ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాథుడే లేదని, ఈ పాఠశాలలో 34 మంది విద్యార్థులు ఉన్నారని, వీరికి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో చాలా వరకు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, తల్లిదండ్రులు చాలీచాలని కూలిపని చేసుకుంటూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులను చదివిద్దాం అనుకుంటే ఆ పాఠశాలలు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితిలో వేరే గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. పాఠశాలలలో సరైన సౌకర్యాలు ఉంటే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు వేదికలో పాఠశాలలను నడుపుతున్నారని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి అలాంటి పాఠశాలలకు నూతన భవనాలను నిర్మించాలని కోరారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ సౌత్ ఫార్ములాను కూడా కాపీ కొట్టిన బాలీవుడ్ సినిమా




ఒకప్పుడు బాలీవుడ్ సినిమాలను చూసి సౌత్ సినిమా మేకర్స్ మేకింగ్ చేసేవారు. బాలీవుడ్ లో హిట్ సినిమా ఫార్ములాలను తీసుకుని సౌత్ లో సినిమాలు తీసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే వారు. ఎక్కువగా బాలీవుడ్ సినిమాలను కాపీ చేయడం లేదా.. రీమేక్ చేయడం సౌత్ లో జరిగేది. కాని కాలం మారినట్లుగానే మొత్తం పద్ధతులు మారాయి. ఒకప్పుడు బాలీవుడ్ సినిమాలకు సౌత్ సినిమాలకు చాలా తేడాలు ఉండేవి. బాలీవుడ్ సినిమాల మేకింగ్ కాస్ట్ లో కనీసం 25 శాతం కూడా సౌత్ సినిమా మేకింగ్ కాస్ట్ ఉండక పోయేది. కాని ఇప్పుడు బాలీవుడ్ సినిమాలను మించి తెలుగు తమిళ సినిమాలకు ఖర్చు చేస్తున్నారు. శంకర్ రాజమౌళిలు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ కు కొత్త పాఠాలను నేర్పుతున్నారు. ఒకప్పుడు బాలీవుడ్ ను చూసి నేర్చుకుంటే ఇప్పుడు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ మన సౌత్ సినిమాలను ఫాలో అవ్వడం.. కాపీ కొట్టడం చేస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. బాలీవుడ్ లో ఒకప్పుడు సౌత్ సినిమాల రీమేక్ చాలా తక్కువగా ఉండేవి. కాని ఇప్పుడు ఏక కాలంలో పది వరకు సౌత్ సినిమాల రీమేక్ లు జరుగుతున్నాయి. ముందు ముందు మరిన్ని సౌత్ సినిమాల రీమేక్ లు అక్కడ తెరకెక్కే అవకాశం ఉంది. అంతే కాకుండా సౌత్ లో ముఖ్యంగా తెలుగు లో రూపొందుతున్న చాలా సినిమాలు డైరెక్ట్ అక్కడ డబ్ అయ్యి విడుదల అవుతున్నాయి. పాన్ ఇండియా స్టార్స్ గా బాలీవుడ్ హీరోల కంటే టాలీవుడ్ హీరోలకు ఎక్కువగా గుర్తింపు ఉంది. ఇలా తెలుగు తమిళ సినిమా లు బాలీవుడ్ కంటే గ్రేట్ అన్నట్లుగా ఏడాది ఏడాదికి క్రేజ్ పెంచుకుంటూ పోతున్నాయి. కొత్త కొత్త ఐడియాలతో సౌత్ ఫిల్మ్ మేకర్స్ సూపర్ హిట్స్ ను దక్కించుకుంటున్నారు. బాహుబలి సినిమా ను రెండు పార్ట్ లుగా విడుదల చేయడం ద్వారా భారీ లాభాలను దక్కించుకున్న విషయం తెల్సిందే. ఆ తర్వాత కేజీఎఫ్ ఇప్పుడు పుష్ప ఇలా రెండు పార్ట్ లుగా వస్తున్న ఫార్ములా సౌత్ లో ఆరంభం అయ్యింది. ఇక్కడ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఇదే ఫార్ములా బాలీవుడ్ లో కూడా మొదలు అయ్యింది. జాన్ అబ్రహం హీరోగా.. మన సౌత్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటించిన 'అటాక్' సినిమా రెండు పార్ట్ లుగా విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. సౌత్ సినిమా వాళ్లు చెప్పినట్లుగానే కథను ఒక్క పార్ట్ లో చెప్పడం కష్టంగా ఉంది అందుకే రెండు పార్ట్ ల్లో విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. అటాక్ పార్ట్ 1 ను ఏప్రిల్ 1వ తారీకున విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. అటాక్ రెండవ పార్ట్ ను ఎక్కువ గ్యాప్ ఇవ్వకుండానే కొన్ని నెలల గ్యాప్ లోనే విడుదల చేస్తామని అంటున్నారు. ఈ సినిమా లో ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో నటించాడు. ఇక ఈ సినిమా ను లక్ష్య రాజ్ ఆనంద్ దర్శకత్వంలో జయంతిలాల్ నిర్మించారు. రకుల్ ప్రీత్ సింగ్ ఈ సినిమా పై చాలా నమ్మకం పెట్టుకుంది. సౌత్ లో ఆఫర్లు తగ్గడంతో బాలీవుడ్ లో బిజీ అయ్యేందుకు ఈ సినిమా ఆమెకు హెల్ప్ అవుతుందని ఆమె ఆశ పడుతోంది. మరి పరిస్థితులు ఆమెకు సహకరిస్తాయా అనేది చూడాలి.

# త్రిష తర్వాత కాజల్ కు ఆ అరుదైన గౌరవం



యూఏఈ 2019 సంవత్సరం నుండి గోల్డెన్ వీసా ను ఇవ్వడం మొదలు పెట్టింది. ఈ వీసా వివిధ దేశాలకు చెందిన ప్రముఖులకు ఆ దేశం ఇస్తుంది. యూఏఈ గోల్డెన్ వీసా ఉన్న వారు అక్కడ నివాసం ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఎలాంటి స్పాన్సర్ షిప్ లేకుండా అక్కడ వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఇంకా పలు బెనిఫిట్స్ ను అందుకుంటారు. యూఏఈ గోల్డెన్ వీసాను మొదటగా ఇండియా నుండి బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ పొందాడు. ఆయన బాలీవుడ్ లో చేసిన సేవతో పాటు ఆయనకు యూఏఈ లో ఉన్న అభిమానుల కారణంగా అక్కడి ప్రభుత్వం గోల్డెన్ వీసాను ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత పలువురు సినీ ప్రముఖులకు ఆ వీసా దక్కింది. ఇటీవలే హీరోయిన్ త్రిష కు ఆ అరుదైన గౌరవం దక్కింది. ఇప్పుడు ఆ అరుదైన గౌరవం ను టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ దక్కించుకుంది. ఆ విషయాన్ని కాజల్ స్వయంగా ట్విట్టర్ ద్వారా తెలియజేసి తన సంతోషాన్ని షేర్ చేసుకుంది. యూఏఈ గోల్డెన్ వీసా ను అందుకుంటున్న ఫొటోను షేర్ చేయడంతో పాటు తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొంది. యూఏఈ దేశం ఎప్పుడు కూడా మాలాంటి ఆర్టిస్టులను ప్రోత్సహించ డంలో ముందు ఉంటుంది. నేను తప్పకుండా ఈ అవకాశం ను సద్వి నియోగం చేసుకుంటాను అన్నట్లుగా కాజల్ పేర్కొంది. తనకు ఈ అవకాశం రావడంకు దోహద పడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ ట్వీట్ చేసింది. కాజల్ అగర్వాల్ కు ముందు ఈ గోల్డెన్ వీసాను భారతీయ సెలబ్రెటీలు అయిన షారుఖ్ ఖాన్.. బోనీ కపూర్.. అర్జున్ కపూర్.. జాన్వీ కపూర్.. మోహన్ లాల్.. దుల్కర్ సల్మాన్.. త్రిష.. మమ్ముట్టి ఇంకా కొందరు దక్కించుకున్నారు. ముందు ముందు మరింత మందికి కూడా ఈ గోల్డెన్ వీసా యొక్క గౌరవంను యూఏఈ ప్రభుత్వం ఇవ్వాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇక కాజల్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆమె గర్భంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఇప్పటికే కమిట్ అయిన నాగార్జున.. ప్రవీణ్ సత్తారుల కాంబో మూవీ ఘోస్ట్ ను కూడా వదిలేయాల్సి వచ్చిందట. కాని ఈమె నటించిన ఆచార్య సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉంది. కాజల్ డెలవరీ తర్వాత ఆరు నెలల గ్యాప్ తీసుకుని మళ్లీ షూటింగ్ లకు హాజరు అవుతానంటూ సన్నిహితులతో చెప్పుకొచ్చింది. పెళ్లి అయ్యి పిల్లలు అయిన తర్వాత ఇండస్ట్రీలో కొనసాగుతున్న వారు ఈ మధ్య కాలంలో చాలా మంది ఉన్నారు. కనుక కాజల్ కూడా తప్పకుండా మంచి సినిమాలు చేస్తూ పిల్లల తర్వాత కూడా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయడం ఖాయం అనిపిస్తుంది. కాజల్ ను ఇంకా కూడా టాలీవుడ్ ప్రేక్షకులు టాప్ హీరోయిన్ గానే ట్రీట్ చేస్తూ పిలుస్తూ ఉంటారు. కనుక ఆమె నుండి ఖచ్చితంగా మంచి సినిమాలు ముందు ముందు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా "లక్ష్య"



నాగ శౌర్య హీరోగా ధీరేంద్ర సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం లక్ష్య. స్పోర్ట్స్ డ్రామా గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని శ్రీ వేంకటేశ్వర సినిమాస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్ టైన్మెంట్ పతాకాల పై నారాయణ్ దాస్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు, శరత్ మరార్ లు సంయుక్తంగా నిర్మించడం జరిగింది. ఈ చిత్రం లో కేతిక శర్మ హీరోయిన్ గా నటించగా, కాల భైరవ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి మిక్స్ టాక్ ను సొంతం చేసుకుంది. ఓటిటి లోకి అందుబాటులోకి వచ్చిన ఈ చిత్రం, ప్రస్తుతం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ కి సిద్ధమైంది. స్టార్ మా మూవీస్ లో ఫిబ్రవరి 11 వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. బుల్లితెర పై ఈ చిత్రం ఏ తరహా లో ఆకట్టుకుంటుందో చూడాలి.

# 5 కోట్లతో "పుష్ప" బాక్సాఫీస్ సెన్సేషన్..!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ భారీ సినిమా "పుష్ప ది రైజ్" రిలీజ్ అయ్యి పాన్ ఇండియా వైడ్ కూడా సూపర్ హిట్ అయ్యిన సంగతి తెలిసిందే. అల్లు అర్జున్ కెరీర్ లో మరో వరుస హైయెస్ట్ గ్రాసర్ గా ఇది నిలిచింది. మరి దీనితో పాటుగా తన మొదటి స్టెప్ లోనే హిందీ మార్కెట్ లో 100 కోట్ల మార్కెట్ కి తలుపులు తెరచి సెన్సేషన్ నమోదు చేసిన అల్లు అర్జున్ ఇప్పుడు విజయవంతంగా 50 రోజుల రన్ ని పూర్తి చేసుకున్నాడు. మరి ఇప్పుడు ఈ భారీ చిత్రం మొత్తం 50 రోజులకి గాను ఏకంగా 365 కోట్లు గ్రాస్ ని వసూలు చేసినట్టుగా మేకర్స్ ఇప్పుడు కన్ఫర్మ్ చేశారు. మరి దీనిపై ఒక అదిరే పోస్టర్ ను కూడా రిలీజ్ చేసి ఈ 50 రోజుల్లో పుష్ప ప్రపంచ వ్యాప్తంగా ఈ భారీ మార్క్ వసూళ్ళని అందుకుంది అని తెలుపుతున్నారు. మొత్తానికి మాత్రం ఇలా పుష్ప బాక్సాఫీస్ సెన్సేషన్ ఇక్కడితో ఆడిందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# బుచ్చిబాబుతో స్నేహం అంత పని చేసింది!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్నేహానికి ఎంతగా విలువనిస్తారో చూస్తున్నదే. తన క్లోజ్ ఫ్రెండ్ రామ్ చరణ్ తో కలిసి ఆర్.ఆర్.ఆర్ లాంటి ప్రతిష్ఠాత్మక సినిమాలో నటించాడు. ఈ సినిమా రిలీజ్ కోసం వెయిటింగ్ లో ఉన్నాడు. ఇంతలోనే తనకు అత్యంత సన్నిహితుడైన దర్శకరచయిత కొరటాల శివతో సినిమాని ప్రారంభించేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత కూడా స్నేహం కోసం సినిమా చేస్తున్నాడంటే అర్థం చేసుకోవాలి. తారక్ తన స్నేహితుడు బుచ్చిబాబు కోసం ఒక గొప్ప త్యాగం చేయబోతున్నాడని తెలిసింది. నిజానికి మైత్రి మూవీస్ కి ఎన్టీఆర్ ఇచ్చిన కమిట్ మెంట్ ప్రకారం... ఆర్.ఆర్.ఆర్ తర్వాత కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మైత్రితో సినిమానే చేయాలి. కానీ అతడు ఇప్పుడు నిర్ణయం మార్చుకున్నట్టే కనిపిస్తోంది. ప్రశాంత్ నీల్ కి తారక్ కి మధ్య ఇప్పుడు బుచ్చి బాబు ఉన్నాడు. అతడితో తారక్ కి ఉన్న అనుబంధం దృష్ట్యా వెంటనే సినిమా చేయాల్సి ఉంటుంది. పైగా తారక్ కోసం బుచ్చిబాబు ఉప్పెన లాంటి బ్లాక్ బస్టర్ కొట్టి కూడా ఇంతకాలం వెయిట్ చేశాడు. ఎన్టీఆర్ కోసం అతడు స్క్రిప్టు రెడీగా పట్టుకుని ఉన్నాడు. ఇక తారక్ రావడమే ఆలస్యం సినిమాని సెట్స్ కి తీసుకెళ్లడమే. కారణం ఏదైనా.. బుచ్చిబాబుతో మూవీ కోసం తారక్ ప్రశాంత్ నీల్ ని కూడా పక్కన పెట్టాడంటే అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే ప్రశాంత్ నీల్ సన్నివేశం కూడా పూర్తి హెక్టిక్ గా ఉంది. అనూహ్యంగా ప్రభాస్ తో సలార్ ని రెండు భాగాలుగా తెరకెక్కించాలని భావిస్తున్నందున అతడు మరో ఏడాది పైగానే తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. అప్పటికి బుచ్చిబాబుతో సినిమాని తారక్ పూర్తి చేసి రెడీ అవ్వాల్సి ఉంటుంది. ప్రశాంత్ నీల్ కోసం బన్ని.. మహేష్.. చరణ్ లాంటి స్టార్లు ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నారు. ఆ క్రమంలోనే తారక్ తో వెంటనే పనవుతుందా లేదా? అన్నదానికి కాలమే సమాధానం చెప్పాలి. కొరటాల శివతో ఎన్టీఆర్ 30 తర్వాత కన్ఫామ్ గా ప్రశాంత్ నీల్ తోనే చేయాలనుకున్నా ఇప్పుడు బుచ్చిబాబుతో స్నేహం కోసం అతడు దానిని త్యాగం చేస్తున్నాడు. తనలోని తహతహని ఆపి ఉంచాడు! 2022 ముగింపులో బుచ్చిబాబుతో సినిమాని తారక్ ప్రారంభిస్తారు. ఆ సినిమా పూర్తి కాగానే ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తాడు. అంతవరకూ తారక్ తనలోని తహతహను క్యూరియాసిటీని ఆపి ఉంచుతాడన్నమాట.

# 'మిస్టర్ ప్రెగ్నెంట్'.. హే చెలి.. వచ్చేసింది



బిగ్బాస్ సీజన్ 4 ఫేమ్ సయ్యద్సోహైల్ రియాన్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం మిస్టర్ ప్రెగ్నెంట్. మైక్ మూవీస్ బ్యానర్ పై అన్నపరెడ్డి అప్పిరెడ్డి రవిరెడ్డి సజ్జల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ తోనే అటెన్షన్ క్రియేట్ చేసిన ఈ మూవీతో శ్రీనివాస్ వింజనంపాటి దర్శకుడిగా పరిచయం అవుతున్నరు. రూపా కొడవాయూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఓ వెరైటీ కథతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ని ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా హే చెలీ.. అంటూ సాగే లిరికల్ వీడియోని శుక్రవారం హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు. ఇటీవల విడుదలైన కథ వేరుంటది.. పాటకు మంచి రెస్పాన్స్ లభించింది. తాజాగా .. హే చెలి.. అంటూ సాగే లిరికల్ వీడియోని విడుదల చేశారు. హీరో సోహైల్ హీరోయిన్ రూపా కొడవాయూర్ మధ్య సాగే రొమాంటిక్ సాంగ్ గా ఈ పాటని చిత్రీకరించారు. ఈ పాటలో హీరోహీరోయిన్ ల మధ్య కెమిస్ట్రీ హైలైట్ గా నిలిచింది. శ్రావణ భరద్వాజ్ సంగీతం అందించారు. శ్రీమణి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని అనురాగ్ కులకర్ణి ఆలపించారు. సోహైల్ కు హీరోగా ఇది తొలి చిత్రం. తొలి సినిమాకే ప్రయోగాత్మక కథని ఎంచుకుని అందరిని ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇందులో సోహైల్ ప్రెగ్నెంట్ గా కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఓ హీరో ప్రెగ్నెంట్ కావడం ఏంటీ అనే ఆసక్తికరమైన అంశం నేపథ్యంలో ఓ సామాజిక అంశాన్ని ప్రస్తావిస్తూ దర్శకుడు ప్రయోగాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తుది దశకు చేరుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చిత్ర బృందం ఈ చిత్రానికి సంబంధించిన లిరికల్ వీడియోలని వన్ బై వన్ రిలీజ్ చేస్తోంది. విబిన్నమైన కథతో ప్రయోగాత్మకంగా రూపొందుతున్న ఈ మూవీపై సోహైల్ భారీ అంచనాలు పెట్టుకున్నాడు. అతని అంచనాలని ఈ మూవీ ఎంత వరకు నిజం చేసి హీరోగా అతని కెరీర్ కు బాటలు వేస్తుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989